- **Production function:** Production function of a firm is a technical relationship between inputs used and output produced.
- **Cobb-Douglas Production function:** It is a mathematical method to measure the technical relationship between the quantity of inputs quantity of outputthorugh elasticities of labour and capital.
- **Short run Period:** It is period in which a producer is unable to change factors like buildings, machinery, permanent staff etc.
- **Fixed factor:** Fixed factors of production cannot be changed temporarily. examples are plants, buildings, administrative services, experienced worker etc.

- **Variable factor:** Variable factors of production can be changed temporarily. examples are raw material, workers etc.
- **Long run Period:** A period in which all factors can be changed by the producer.

Test your Understanding

Multiple Choice Questions (MCQ)

1. Shows the overall output generated at a given level of input?
   a) Cost function
   b) Iso cost
   c) Production function
   d) MRTS
2. An active factor of production is
   a) Labour
   b) Land
   c) Capital
   d) None of these
3. Which of the following is a source of production?
   a) Labour
   b) Capital
   c) Land
   d) All of these

4. At which time all the factors of production may be changed
   a) Long run
   b) Short run
   c) Very Long run
   d) All the three

5. Which of the following explains the short run production function?
   a) Returns to Scale
   b) Law of Variable Proportion
   c) Law of Demand
   d) Elasticity of Demand

Answers: 1.c 2. a 3. d 4. a 5. b

Additional Resources

Activity

Visit a firm or factory or Company and show how the four factors of production are effectively employed to produce the product in your locality.

E-Corner:

1. Factor of function : http://bitly.ws/gpzW
2. Cobb Douglas production function (Telugu) : http://bit.lyws/gpCQ

CHAPTER 3.2: LAWS OF PRODUCTION AND SCALE OF ECONOMIES

3.2.1 Introduction

We know that production of goods and services is transforming inputs into output. The change in output in response to the change in inputs in a production at given technology is explained by production function. But these responses varies across time period such as short-run and long-run. In short-run, we can change only few inputs while keeping all other constant and in long-run we can change all the inputs in a production. The laws of production explain the relationship between inputs and output between different time periods such as short run where one factor is variable while all other factors are kept constant and long-run where all the factors are variable. There are two laws of production to explain the two time periods. The law that explains the input-output relationship during a short-run period is 'Law of variable proportions. Similarly, the law that explains the input-output relationship during a long-run period is 'Law of returns to scale'. The analysis of these laws is possible with some concepts in production such as total production, average production and marginal production. Production is also associated with scale of economies which occur during the large scale production in terms of internal and external economies. Hence, this chapter explains concepts of production, laws of productionand scale of economies.

3.2.2 Concepts of Production

Production can be analysed well by understanding the important concepts in it which include total product, average product and marginal product.

1. **Total Product (TP) :** Total product or total output is the sum of output produced by using all inputs of fixed and variable typesas the inputs or factors increase, the total production increases. But the rate of increase of total production for the unit change in factors depend on marginal product which is

అధ్యాయం 3.2 : ఉత్పత్తి సిద్ధాంతాలు మరియు తరహాననుసరించి వచ్చే ఆదాలు

3.2.1 పరిచయం

వస్తూ సేవలను ఉత్పత్తి ప్రక్రియ ద్వారా ఉత్పాదకాలను, ఉత్పత్తిగా మార్పిడి చేయటం జరుగుతుందని మనకు ఇంతకు ముందే తెలుసుకున్నాము. సాంకేతిక పరిజ్ఞానంలో మార్పు లేనప్పుడు, ఉత్పాదకాలకు (inputs) ఉత్పాదితానికి (output) మధ్యనున్న సంబంధాన్ని వివరించు దానిని ఉత్పత్తి ఫలం అంటారు. ఈ సంబంధం స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక వ్యవధిలో మారుతూ ఉంటాయి. స్వల్పకాలంలో అన్ని ఉత్పత్తి కారకాలను స్థిరంగా ఉంచి, ఒక ఉత్పత్తికారకాన్ని మాత్రమే మార్చగలము. అదే దీర్ఘకాలంలో అయితే అన్ని ఉత్పత్తి కారకాలను మార్చగలము. ఈ ఉత్పాదక నియమాలు ఉత్పాదకాలకు, ఉత్పాదితానికి మధ్యగల సంబంధాన్ని వివరిస్తాయి. అంటే స్వల్పకాలంలో ఒక ఉత్పత్తికారకం చరకారకాలు అయితే మిగతా కారకాలన్నీ స్థిరకారకాలు మరియు దీర్ఘకాలంలో అన్ని ఉత్పత్తి కారకాలు చరకారకలే. ఈ రెండు కాలవ్యవధులను వివరించడానికి రెండు ఉత్పత్తి సిద్ధాంతాలు ఉన్నాయి. అవి స్వల్పకాలంలో ఉత్పాదకాలకు, ఉత్పాదితానికి మధ్యగల సంబంధమును వివరించే సూత్రమే చరానుపాతాల సూత్రం. అదేవిధంగా దీర్ఘకాలిక వ్యవధిలో ఉత్పాదకాలకు, ఉత్పాదితానికి మధ్యగల సంబంధమును వివరించే సిద్ధాంతమే తరహాననుసరించి ప్రతిఫలాల సిద్ధాంతం. ఈ సూత్రాల విశ్లేషణలో ఉపయోగించే మొత్తం ఉత్పత్తి, సగటు ఉత్పత్తి మరియు ఉపాంత ఉత్పత్తి వంటి కొన్ని ముఖ్యమైన ఉత్పత్తి భావనలను మనం తెలుసుకొందాం. ఉత్పత్తి తరహా పెరిగే కొద్దీ ఉత్పత్తి వ్యయాలు తగ్గుతాయి. ఈ విధంగా సంస్థల ఉత్పత్తి తరహా పెరుగే కొద్దీ ఆ సంస్థలకు వచ్చే ఆదాలను పెద్ద తరహా ఉత్పత్తి వల్ల వచ్చే ఆదాలు అంటారు. సంస్థ తరహా పెరుగుతూ ఉంటే సంస్థకు రెండు రకాలైన ఆదాలు లభిస్తాయి అవి 1. అంతర్గత ఆదాలు 2. బహిర్గత ఆదాలు. అందువల్ల ఈ అధ్యాయంలో ఉత్పత్తి భావనలు, ఉత్పత్తి సిద్ధాంతాలు మరియు తరహాననుసరించే ఆదాలు లేదా తరహా ఉత్పత్తి వల్ల ఆదాలను వివరిస్తుంది.

3.2.2 ఉత్పత్తి భావనలు

మొత్తం ఉత్పత్తి, సగటు ఉత్పత్తి మరియు ఉపాంత ఉత్పత్తి వంటి ముఖ్యమైన అంశాలను అర్థం చేసుకోవడం ద్వారా ఉత్పత్తిని బాగా విశ్లేషించవచ్చు.

1. **మొత్తం ఉత్పత్తి (TP):** వివిధ ఉత్పాదకాలన్నీ ఉపయోగించి చేసిన ఉత్పత్తిని మొత్తం ఉత్పత్తి అంటారు. ఒక ఉత్పత్తి కారకాన్ని (స్థిర, చర) ఉపయోగించినందువల్ల వచ్చే ఉత్పత్తిని మొత్తం ఉత్పత్తి అంటారు. మిగతా ఉత్పత్తి కారకాలను స్థిరంగా ఉంచి,

discussed below. Generally, at given fixed technology, when the factors keep increasing in particular ratio,the total production increases initially with varying rates and later declines. This is shown in Table 3.2.1 and its corresponding Figure 3.2.1. The varying nature of total production is due to different rate of returns to the factors. Total production rises at increasing rate when the factors yield increasing rate of returns, it rises at decreasing rate when the factors yield decreasing returns and it starts falling when factors yield negative returns. These three types can be explained in three stages in the analysis of law of variable proportions.

$$TP = \Sigma MP \text{ or } TP_L + \ldots TP_n$$

2. **Average Product (AP):** Average product is defined as the per unit product of variable factor, i.e., labour. So, if we divide total output of a firm by the number of units of variable factor used, we get the average product of that variable factor. Generally, at given fixed technology, when a factor keeps increasing in particular ratio, its average production increases initially and next it starts declining. This is shown in Table 3.2.1 and its corresponding Figure 3.2.1.

$$AP_L = \frac{TP}{Q_L}$$

3. **Marginal Product (MP):** The marginal product of a firm can be defined as the change in total product due to change in a unit variable input. It is an additional amount of output as the result of additional unit of a factor. Generally, at given fixed technology, when a factor keeps increasing in particular ratio, its marginal production increases initially, next declines and later it may go into negative returns. This is shown in Table 3.2.1 and its corresponding Figure 3.2.1.

ఒక ఉత్పత్తి కారకం మారితే మొత్తం ఉత్పత్తి కూడా మారుతూ ఉంటుంది. మొత్తం ఉత్పత్తి పెరుగుదల రేటు ఉపాంత ఉత్పత్తి రేటుపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా, సాంకేతికత పరిజ్ఞానంలో మార్పు లేనప్పుడు స్థిర కారకాలను స్థిరంగా ఉంచి, చర కారాకాలను మాత్రమే నిర్ధిష్ట పరిమాణములో పెంచుతున్నపుడు, మొత్తం ఉత్పత్తి ప్రారంభంలో వివిధ రేట్లతో పెరుగుతూ తరువాత క్షిణిస్తుంది. దీనిని పట్టిక 3.2.1 మరియు పటం 3.2.1లో చూపడింది. ఉత్పత్తి కారకాల యొక్క ఆదాయాలను బట్టి మొత్తం ఉత్పత్తి యొక్క స్వభావం మారుతూ ఉంటుంది. ఉత్పత్తి కారకాల ఆదాయం రేటును పెంచినప్పుడు మొత్తం ఉత్పత్తి పెరుగుతున్నరేటులో పెరుగుతుంది. ఉత్పత్తి కారకాల ఆదాయం రేటు తగ్గుతున్నపుడు మొత్తం ఉత్పత్తి తగ్గుతున్న రేటులో పెరుగుతుంది. అదే ఉత్పత్తి కారకాలు ఆదాయ రేటు క్షిణిస్తున్నప్పుడు మొత్తం ఉత్పత్తి కూడా తగ్గడం ప్రారంభమవుతుంది. దీనిని చరానుపాతాల సూత్రం యొక్క విశ్లేషణ ద్వారా మూడు దశల్లో వివరించవచ్చు. మొత్తం ఉత్పత్తి ని క్రింది సమీకరణం ద్వారా చూపవచ్చు.

$$TP = \Sigma MP \text{ or } TP_L + \ldots TP_n$$

2. **సగటు ఉత్పత్తి (AP) :** మొత్తం ఉత్పత్తిని చరఉత్పత్తి కారకం యొక్క సంఖ్యచే భాగించగా సగటు ఉత్పత్తి వస్తుంది. దీనిని చర ఉత్పత్తి కారకం శ్రామికులు అని భావిద్దాం. సాధారణంగా, సాంకేతికత పరిజ్ఞానం స్థిరంగా ఉండి, ఒక ఉత్పత్తి కారకం నిర్ధిష్ట నిష్పత్తిలో పెరుగుతున్నప్పుడు, దాని సగటు ఉత్పత్తి ప్రారంభంలో పెరుగుతుంది మరియు తరువాత క్షీణించడం ప్రారంభమవుతుంది. దీనిని పట్టిక 3.2.1 మరియు పటం 3.2.1లో తెలియజేస్తుంది. దీనిని క్రింది సమీకరణ ద్వారా చూపవచ్చు.

$$\text{సగటు ఉత్పత్తి} = \frac{\text{మొత్తం ఉత్పత్తి}}{\text{ఉత్పత్తిలో ఉపయోగించిన ఉత్పత్తి కారకాల సంఖ్య}}$$

TP = మొత్తం ఉత్పత్తి, APL = శ్రమ సగటు ఉత్పత్తి, QL = శ్రమ పరిమాణం

3. **ఉపాంత ఉత్పత్తి (MP):** ఒక సంస్థ యొక్క ఉపాంత ఉత్పత్తి, చర కారకాల యూనిట్లో మార్పు కారణంగా మొత్తం ఉత్పత్తిలో మార్పు వస్తుంది. అనగా అదనంగా ఒక ఉత్పత్తి కారకాన్ని ఉపయోగిస్తే అదనపు ఉత్పత్తి కారకము నుండి వచ్చే మొత్తం ఉత్పత్తిని ఉపాంత ఉత్పత్తి అంటారు. సాధారణంగా, సాంకేతిక పరిజ్ఞానం స్థిరంగా

$$P = \frac{\Delta TP}{\Delta Q_L} \text{ (or) } MP_L = TP_n - TP_{n-1}$$

3.2.3 The Law of Variable Proportions

The Law of Variable Proportions (LVP) gains great importance in economic theory. This law examines the production function with one factor variable, keeping the quantities of other factors fixed in short-run period. When we keep changing one variable factor while keeping all other factors as fixed, the ratio of variable factor to the fixed factors declines. This causes change in the production function in variable proportions that is the response of output varies for the change in a variable input at given other fixed inputs.This variable response of output for the change in input is measured in terms of production concepts such as total production, average production and marginal under different stages. Hence "the law of variable proportion is the law which represents the changes in total production by change in one input variable by keeping all other inputs fixed in a short-run period".

Suppose that there are two factors in a production such as land and labour. Land is a fixed factor and labour is a variable factor. Suppose you have two hectares of land. If grow cotton with the help of 4 labour so, the ratio of labour and land would be 4:2. If you increase labour as 8 then this ratio would be 8:2. Means initially there is two hectares land for a 4 labour, now it is 4 labour one hectare. Thus, if there is change of ratio of factors, the rates of quantity of production would change.

The traditional economists called these laws as Law of Diminishing Returns. According to this law when a producer increases one input by keeping other inputs fixed, the output will rise first and fall later.

1. Definitions of the Law of Variable Proportions (LVP):

The Law of Variable Proportions has been stated by various economists in the following manner.

ఉండి, ఒక ఉత్పత్తి కారకం నిర్దిష్ట నిష్పత్తిలో పెరుగుతున్నప్పుడు, దాని ఉపాంత ఉత్పత్తి ప్రారంభంలో పెరుగుతుంది, క్షీణిస్తుంది, శున్యంమై మరియు ఋణాత్మకము అవుతుంది. దీనిని పట్టిక 3.2.1 మరియు పటం 3.2.1లో చూపబడింది. దీనిని క్రింది సమీకరణ ద్వారా చూపవచ్చు.

$$\text{ఉపాంత ఉత్పత్తి} = \frac{\text{మొత్తం ఉత్పత్తిలో వచ్చిన మార్పు}}{\text{ఉత్పత్తి కారకంలో వచ్చిన మార్పు}}$$

3.2.3 చరానుపాతాల సూత్రం (LVP)

చరానుపాతాల సూత్రం ఆర్థిక సిద్ధాంతంలో చాల ప్రాముఖ్యతను పొందుతుంది. ఒక సంస్థ చేసే ఉత్పత్తి పని తీరును చరానుపాతాల సూత్రం ద్వారా పరిశీలిస్తుంది. స్వల్పకాలంలో ఇతర ఉత్పత్తి కారకాలను స్థిరంగా ఉంచి, ఒక ఉత్పత్తి కారకాన్ని పెంచుతూ పోతే అదనపు ఉత్పత్తి కారకం నుంచి లభించే అదనపు ఉత్పత్తి లేదా ఉపాంత ఉత్పత్తి క్షిణిస్తుంది. ఇది చర ఉత్పత్తి కారకాల నిష్పత్తులలో మార్పు, ఉత్పత్తి ఫలంలో మార్పుకు కారణమవుతుంది. స్థిర మరియు చర ఉత్పత్తి కారకాల సముదాయంలో మార్పులు వస్తాయి. ఉత్పత్తి కారకాలు సముదాయంలో వచ్చే మార్పులు వలన మొత్తం ఉత్పత్తి, సగటు ఉత్పత్తి మరియు ఉపాంత ఉత్పత్తిలో ఎటువంటి మార్పులు వస్తాయో వివిధ దశల్లో కొలవబడుతుంది." స్వల్పకాలంలో ఇతర ఉత్పత్తి కారకాలను స్థిరంగా ఉంచి, ఒక చర ఉత్పత్తి కారకాన్ని పెంచుతూ పోతే అదనపు ఉత్పత్తి కారకం నుంచి లభించే అదనపు ఉత్పత్తి లేదా ఉపాంత ఉత్పత్తి క్షిణిస్తూ ఉంటుందని చరానుపాతాల సూత్రం తెలియజేస్తుంది". ఒక వ్యవసాయ ఉత్పత్తిలో భూమి మరియు శ్రమ వంటి రెండు కారకాలు ఉన్నాయని అనుకుందాం. భూమి ఒక స్థిర కారకం మరియు శ్రమ చర కారకం. ఒక వ్యవసాదారునికి రెండు హెక్టార్ల భూమి ఉందనుకుందాం. ఆ వ్యవసాదారుడు 4 శ్రామికుల సహాయంతో పత్తిని పండిస్తారు అని అనుకుందాం. అప్పుడు శ్రామికులు మరియు భూమి నిష్పత్తి 4 : 2 ఉంటుంది. వ్యవసాదారుడు శ్రమను 8 గా పెంచినట్లయితే నిష్పత్తి 8:2 గా ఉంటుంది. అంటే మొదట్లో 4 శ్రామికులకు రెండు హెక్టార్ల భూమి ఉండగా ఇప్పుడు అది 4 శ్రామికులకు ఒక హెక్టారు. అందువల్ల కారకాల నిష్పత్తిలో మార్పు ఉంటే, ఉత్పత్తి పరిమాణం యొక్క రేట్లు మారుతాయి.

"As equal increments of one input are added, the inputs of other productive services being held constant, beyond a certain point the resulting increments of product will decrease, that is the marginal product, will diminish". - ***Prof.J. Stigler***

"An increase in some inputs relative to other fixed inputs will, in a given state of technology, cause output to increase but after a point the extra output resulting from the same additions of extra inputs will become less and less". – ***P.A Samuelson***

"An increase in the amount of capital and labour applied in the cultivation of land causes in general a less than proportionate increase in the amount of produce raised unless it happens to coincide with an improvement in the art of agriculture". ***Marshall.***

2. Assumptions of the Law of Variable Proportions (LVP):

The main assumptions of law of variable proportions are following :

a. The law specially operates in short run.

b. One factor of production is variable while other are fixed.

c. All units of variable factors are equal or homogeneous.

d. There is no change in technology during the production process.

3. Explanation of the Law of Variable Proportions (LVP) :

Let us consider a practical example to understand law. If there is a farmer with 2 acres of land and some fixed capital equipment. Labour is taken as a variable factor, we will try to find how the increase in units of labour influences the farm output. This can be better illustrated by the following Table 3.2.1 and corresponding Figure 3.2.1 where units of fixed and variable factorsand the resultant the total product, average product and marginal product are given.

సాంప్రదాయ ఆర్థికవేత్తలు ఈ సూత్రంను క్షిణ ప్రతిఫల సూత్రం అని కూడా అంటారు. ఈ సూత్రం ప్రకారం వ్యవస్థాపకుడు మిగతా ఉత్పత్తి కారకాలను స్థిరంగా ఉంచి, ఒక ఉత్పత్తి కారకాన్ని పెంచినప్పుడు, ఉత్పత్తి మొదట పెరుగుతుంది మరియు తరువాత తగ్గుతుంది.

1. చరానుపాతాల సూత్రం యొక్క నిర్వచనాలు :

చరానుపాతాల సూత్రాన్ని వివిధ ఆర్థిక వేత్తలు ఈ క్రింది విధంగా పేర్కొన్నారు.

"ఉత్పత్తి కారకాలన్నింటిలో ఇతర ఉత్పత్తి కారకాలను స్థిరంగా ఉంచి, ఒక ఉత్పత్తి కారకాన్ని సమాన యూనిట్లలో ఉత్పత్తి ప్రక్రియలో పెంచుతూ ఉంటే ఒక దశ దాటిన తరువాత ఏర్పడే ఉత్పత్తి క్రమంగా క్షిణిస్తుంది."– **జి. జె. స్టిగ్లర్**

"సాంకేతిక ప్రగతిలో మార్పులేకుండా, ఇతర ఉత్పత్తి కారకాలు స్థిరంగా ఉంచి, ఉత్పత్తి ప్రక్రియలో ఒక ఉత్పత్తి కారకాన్ని మార్చుతూ ఉత్పత్తిని కొనసాగిస్తే ఒక దశ దాటిన తరవాత అదనపు ఉత్పత్తి క్రమంగా క్షిణిస్తుంది". **పి. ఏ. శ్యామ్యూల్ సన్**

"భూమిని సేద్యం చేసే క్రమంలో మూలధనాన్ని, శ్రమను పెంచినట్లయితే, వ్యవసాయ పద్ధతులలో నాణ్యత పెరిగితే తప్ప సామాన్యంగా తక్కువ అనుపాత ధోరణిలో ఉత్పత్తి పరిమాణం పెరుగుతుంది."– **మార్షల్**

2. చరానుపాతాల సూత్రం యొక్క ప్రమేయాలు :

చరానుపాతాల సూత్రం క్రింది ప్రమేయాల పై ఆధారపడుతుంది.

1. ఈ సూత్రం స్వల్పకాలానికి వర్తిస్తుంది.
2. మిగతా ఉత్పత్తి కారకాలన్నీ స్థిరంగా ఉంచి ఒక ఉత్పత్తి కారకాన్ని మాత్రమే మార్చడం జరుగుతుంది. (శ్రమను మాత్రమే చర ఉత్పత్తి కారకం. మిగతా ఉత్పత్తి కారకాలన్నీ స్థిరం).
3. చర ఉత్పత్తికారకాల యూనిట్లున్నీ సజాతీయంగా ఉంటాయి.
4. ఉత్పత్తి ప్రక్రియలో సాంకేతిక పరిజ్ఞానంలో ఎటువంటి మార్పు ఉండదు

3. చరానుపాతాల సూత్రం యొక్క వివరణ (LVP)

చరానుపాతాల సూత్రంను అర్థం చేసుకోవడానికి ఒక ఆచరణాత్మక ఉదాహరణను పరిశీలిద్దాం ఒక రైతుకు 2 ఎకరాల భూమి ఉన్నదని భావిదాం రైతు భూమిని స్థిర ఉత్పత్తి కారకంగా చెప్పవచ్చు. శ్రమను చర ఉత్పత్తి కారకంగా తీసుకొంటాం. రైతు

Table - 3.2.1: Total Product, Average Product and Marginal Product of

Units of Land FF	Units of Labour VF	Total Production TP	Average Production AP	Marginal Production MP	Stages Nature of Returns
0	0	0	0	0	
2	1	6	6	6	First stage
2	2	20	10	14	Increasing Rate
2	3	48	16	28	
2	4	72	18	24	
2	5	80	16	8	Second Stage
2	6	84	14	4	Decreasing Rate
2	7	84	12	0	
2	8	80	10	-4	Third Stage
2	9	72	8	-8	Negative Rate



Fig. 3.2.1: Law of Variable Proportions

తనకు ఉన్న 2 ఎకరాల భూమిపై అధిక మోతాదులలో చర కారకమైన శ్రమను నియమించటం వలన, అదనంగా ఉపయోగించిన చర కారకం వలన మొత్తం ఉత్పత్తి, సగటు ఉత్పత్తి మరియు ఉపాంత ఉత్పత్తి తీరును ఏ విధంగా ప్రభావితం చేస్తుందో పట్టిక 3.2.1 మరియు పటం 3.2.1 ద్వారా వివరించబడుతుంది.

పటం 3.2.1లో OX-అక్షం పై చర ఉత్పత్తి కారకం (శ్రామికులను) OY-అక్షంపై మొత్తం, సగటు మరియు ఉపాంత ఉత్పత్తులను తీసుకోవడంమైంది. పటంలోని అంశాలను చూపినపుడు TP అనగా మొత్తం ఉత్పత్తి రేఖ, AP అనగా సగటు ఉత్పత్తి రేఖ మరియు MP అనగా ఉపాంత ఉత్పత్తి రేఖలని చెప్పవచ్చు. ఇక్కడ భూమిని స్థిర కారకంగాను, శ్రమ యూనిట్లను చర కారకంగాను తీసుకొన్నాం. శ్రమ ఉత్పాద కాలలో మార్పులు వలన, మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో మార్పుల బట్టి పెరుగుతున్న ప్రతిఫలాలు, క్షీణప్రతి ఫలాలు మరియు ఋణ ప్రతిఫలాలు వంటి మూడు దశలుగా వర్గీకరించడం జరిగింది.

a. మొదటి దశ-I (పెరుగుతున్న ప్రతిఫలాలు) : ఈ దశలో స్థిర కారకాలు, చరకారకాల కంటే అధికంగా ఉంటాయి. అందువల్ల చరకారకాల పరిమాణం పెంచి మొత్తం ఉత్పత్తిని అధికం చేయడానికి వీలుంటుంది. పట్టిక 3.2.1 మరియు పటం 3.2.1లో చూపినట్లుగా ప్రారంభంలో మొత్తం ఉత్పత్తి (TP) పెరుగుతున్న రేటులో పెరుగుతుంది, సగటు ఉత్పత్తి (AP) మరియు ఉపాంత ఉత్పత్తి (MP) రెండు పెరుగుతున్నాయి. కానీ ఉపాంత ఉత్పత్తి రేఖ, సగటు ఉత్పత్తి రేఖ పైన ఉండటం గమనించవచ్చు. ఈ దశ లో సగటు, ఉపాంత ఉత్పత్తులు గరిష్టమవుతాయి. అందువల్ల చర కారకాల పరిమాణాన్ని (శ్రామికులు) పెరిగేకొద్ది, మొత్తం ఉత్పత్తి రేఖ యొక్క వాలు బిందువు A వరకు పెరుగుతుంది. సగటు ఉత్పత్తి, ఉపాంత ఉత్పత్తి వరుసగా C మరియు D బిందువు వరకు పెరుగుతున్నాయి. అయితే MP, AP కంటే ఎక్కువగా ఉండి గరిష్ట స్థాయిలో ఈ దశలో ఉంటుంది. స్థిర, చరకారకాల యొక్క అధిక నిష్పత్తి మరియు శ్రమ ప్రత్యేకీకరణ, శ్రమ విభజన వంటి రెండు కారణాల వల్ల పెరుగుతున్న ప్రతిఫలాలు వస్తాయి. ఇక్కడ, భూమి స్థిర కారకం 3వ యూనిట్లు వరకు చరకారకం కంటే తక్కువగా ఉంటుంది. ఉదాహరణ: ఒక యంత్రాన్ని దానికున్న ఉత్పత్తి సామర్థ్యంలో ఇప్పటి వరకు 75 శాతమే ఉపయోగించారనుకుందాం. అప్పుడు అదనపు శ్రామికుల వల్ల పూర్తి సామర్థ్యం ఉపయోగించబడి ఉత్పత్తి పెరుగుతుంది.

In the Figure-3.2.1unit of labour are measured on OX axis andtotal, average and marginal productsare measured on OY axis. TP is the total product curve; AP is the average product curve and MP is the marginal product curve. At the given fixed factor i.e. land, when the variable factor labour is increased, the response or behaviour of the farm output in response to this change in labour input exhibits three stages such as increasing, diminishing and negative returns which are discussed below.

a. ***Stage-I (Increasing Returns):*** In this stage,the proportionate increase in output or total product is greater than the proportionate increase in variable factor, hence there is increasing returns to the variable factor at given fixed factor ratio in a production. As shown in Table 3.2.1 and Figure 3.2.1, total product (TP) increases at increasing rate, both average product (AP) and marginal product (MP) are increasing but MP is higher than AP of variable factor labour. MP is also at its maximum in this stage. Hence, as the employment of variable factor increases, theslope of TP curve increases at increasing rate up to point A, AP and MP are increasing at points C and D respectively and MP is greater than AP and is at maximum level in this stage. The increasing returns in this stage are due to two reasons such as higher proportion of fixed factors to the variable factors and division of labour that is specialization of labour. Here, the land as fixed factor is relatively lower to the variable factor up to 3 units of variable factor labour and there can be specialization in the variable in this stage which all resulted in increasing returns.

Example: When a machine is used only to the extent of 75 percent of its capacity, employment of extra labourers on it will result in more output. A broiler bird farm is now working with 60 percent bird capacity. Adding new birds to the farm will yield more output by using the vacant space.

b. ***Stage-II (Diminishing Returns) :*** In this stage, the proportionate increase in output or total product (TP) is lesser than the proportionate increase in variable factor, hence there are diminishing returns to the variable factor at given fixed

b. **రెండో దశ–II (క్షీణ ప్రతిఫలాలు):** ఈ దశలో ఉత్పత్తిని పెంచాలనే ఉద్దేశంలో స్థిర కారకాన్ని స్థిరంగా ఉంచి, ఇంకా అధికమొత్తంలో చర ఉత్పత్తికారకాన్ని పెంచినట్లయితే చరఉత్పత్తి కారకం యొక్క ఉపాంత ఉత్పాదకత క్షిణిస్తుంది. ఈ కారణంగా మొత్తం ఉత్పత్తి తగ్గుతున్న రేటులో పెరుగుతుంది. దీనిని పట్టిక 3.2.1 మరియు పటం 3.2.1 లో చూపినట్లుగా మొత్తం ఉత్పత్తి తగ్గుతున్న రేటులో పెరుగుతుంది (TP), సగటు ఉత్పత్తి తగ్గుతుంది (AP) మరియు ఉపాంత ఉత్పత్తి MP తగ్గడం ప్రారంభించి సున్నాకి దిగువకు వెళ్తుంది. అందువల్ల చర ఉత్పత్తి కారకాలు (శ్రామికులు) పెరిగే కొద్దీ TP రేఖ యొక్క వాలు B బిందువు వరకు తగ్గుతున్న రేటులో పెరుగుతుంది. AP మరియు MP రెండు తగ్గుతూ MP, AP కంటే తక్కువగా ఉంటూ శూన్యంగా ఉంటుంది. అందువల్ల చరకారకాల యూనిట్లు పెరిగే కొద్దీ క్షిణి ప్రతిఫలాలు వస్తాయి. ఇక్కడ, భూమి స్థిర ఉండి, చర ఉత్పత్తి కారకాల (శ్రామిక యూనిట్లు) 4వ నుండి 7వ శ్రామికుని వరకు సాపేక్షంగా ఎక్కువగా ఉంది కాబట్టి క్షీణ ప్రతిఫలాలు వస్తాయి.

c. **మూడవ దశ–III (ఋణ ప్రతిఫలాలు):** ఈ దశలో ఉత్పత్తిని పెంచాలనే ఉద్దేశంలో స్థిర కారకాన్ని స్థిరంగా ఉంచి, చర ఉత్పత్తికారకాలను పెంచినట్లయితే చరఉత్పత్తి కారకం యొక్క ఉపాంత ఉత్పాదకత ఋణాత్మకమవుతుంది. అందువల్ల, ఉత్పత్తిలో స్థిర కారకాలు స్థిరంగా ఉండి, చర ఉత్పత్తికారకాలు రుణప్రతిఫలాలు వస్తాయి. దీనిని 3.2.1 మరియు పటం 3.2.1లో చూపిన విధంగా TP, AP తగ్గుతుంది. MP ఋణాత్మకంగా ఉంటుంది. అందువల్ల చర ఉత్పత్తి కారకాల యూనిట్లు పెరుగుతుంది. ఈ దశలో TP, AP మరియు MP రేఖవాలు తగ్గుతూ MP ఋణాత్మకంగా ఉంటుంది. ఈ రుణప్రతిఫలాలు వల్ల స్థిర, చరఉత్పత్తి కారకాలు తక్కువ అనుపాతంలో ఉంటుంది. ఇక్కడ, భూమి స్థిర ఉండి, చర ఉత్పత్తి కారకాన్ని (శ్రామిక యూనిట్లు) 8వ నుండి 9వ శ్రామికుని వరకు పెంచినట్లయితే ఋణ ప్రతిఫలాలు వస్తాయి.

4. **స్వల్పకాలంలో చరానుపాతాల సూత్రంలో TP, AP మరియు MP మధ్య సంబంధం**

మొత్తం ఉత్పత్తి (TP), సగటు ఉత్పత్తి (AP) మరియు ఉపాంత ఉత్పత్తి (MP) మూడు ఒకదానికొకటి పరస్పర సంబంధం కలిగి ఉంటాయి. ప్రారంభంలో మొత్తం ఉత్పత్తి (TP), సగటు ఉత్పత్తి (AP), ఉపాంత ఉత్పత్తులు (MP) పెరగడం జరుగుతుంది. తరువాత ఉపాంత ఉత్పత్తి (MP) తగ్గడం ప్రారంభమైనప్పుడు అది సగటు ఉత్పత్తి (AP) కంటే చాల వేగంగా తగ్గడం జరుగుతుంది. అప్పుడు సగటు ఉత్పత్తి (AP) గరిష్టంగా ఉంటుంది మొత్తం ఉత్పత్తి (TP) తగ్గుతున్న రేటులో పెరుగుతుంది. ఉపాంత ఉత్పత్తి (MP) శూన్యంగా ఉన్నప్పుడు, సగటు ఉత్పత్తి

factor ratio in a production. As shown in Table 3.2.1 and Figure 3.2.1, TP increases at decreasing rate, AP still increases at decreasing rate and MP starts decreasing and goes below up to zero. Hence, as the employment of variable factor increases, the slope of TP curve increases at decreasing rate up to point B and both AP and MP are decreasing MP is less than AP and reaches to zero level in this stage. Hence, as the employment of variable factor increases, the slope of TP curve increases at decreasing rate up to point B, AP and MP are decreasing and MP is lesser than AP in this stage. The decreasing returns in this stage are due to as less proportion of fixed factors to the variable factors. Here, the land as fixed factor is relatively higher to the variable factor from 4 to 7 units of variable factor labour which resulted in diminishing returns.

c. **Stage - III (Negative Returns) :** In this stage, the output or total product (TP) declines for further increase in inputs, hence there are negative returns to the variable factor at given fixed factor ratio in a production. As shown in Table 3.2.1 and Figure 3.2.1, TP decreases, AP also decreases, MP goes into negative. Hence, as the employment of variable factor increases, the slope of TPcurve decreases both AP and MP are decreasing, MP is negative in this stage. The negative returns in this stage are due to as very less proportion of fixed factors to the variable factors. Here, the land as fixed factor is relatively higher to the variable factor from 8 to 9 units of variable factor labour which resulted in negative returns.

Do you want to stop the production in its first stage as a producer? Do you want to get production in the third stage as a producer?

Task: Give your opinion on the three stages of production

4. The relationship between TP, AP and MP in short-run under (LVP)

These three are interrelated to each other. When MP is increasing both AP and TP increase, when MP starts decreasing, it falls much faster than AP and TP increases with decreasing rate and AP remains at its maximum. When MP is

(AP) తగ్గుతుంది, మొత్తం ఉత్పత్తి (TP) గరిష్టంగా ఉంటుంది. అదేవిదంగా ఉపాంత ఉత్పత్తి (MP) ఋణాత్మకంగా ఉన్నప్పుడు మొత్తం ఉత్పత్తి (TP) తగ్గడం ప్రారంభమవుతుంది మరియు సగటు ఉత్పత్తి (AP) మరింత తగ్గుతుంది. ఈ అంశాలను పట్టిక 3.2.1 మరియు పటం 3.2.1లో స్పష్టం చేస్తుంది.

5. చరానుపాతాల సూత్రం యొక్క ప్రాముఖ్యత

1. మాల్థస్ జనాభా సిద్ధాంతం ఈ సూత్రంపై ఆధారపడింది. మాల్థస్ ప్రకారం, జనాభా కంటే ఆహారం పెరుగుదల తక్కువగా ఉంది.
2. రికార్డియన్ భాటక సిద్ధాంతం ఈ సూత్రంపై ఆధారపడి ఉంటుంది.
3. క్షీణ ప్రతిఫలలా సూత్రం కూడా ఉపాంత ఉత్పాదకత సిద్ధాంతానికి ఆధారం.
4. ఉద్యమదారుడు ఈ సూత్రం సహాయంతో సమతౌల్య ఉత్పత్తి పరిమాణాన్ని తెలుసుకోవచ్చు. ఉత్పత్తి ప్రక్రియలో ఎదురయ్యే క్షీణ ప్రతిఫలాలు సంస్థ సమతౌల్య స్థాయిని మించి ఉత్పత్తి కారకాలను నియమించినట్లుగా తెలియజేస్తాయి.
5. ఈ సూత్రం అల్పాభివృద్ధి చెందిన దేశాలలో ప్రచ్ఛన్న నిరుద్యోగిత యొక్క కారణాలను తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది.

3.2.4 తరహాననుసరించి ప్రతిఫలాలు (LRS)

స్వల్పకాలంలో ఒక ఉత్పత్తి కారకాన్ని మార్చటం ద్వారా ఉత్పత్తిలో మార్పులు చేయవచ్చని తెలుసుకొన్నాము. కాని దీర్ఘకాలంలో అన్ని ఉత్పత్తి కారకాలను మార్చటం సాధ్యమవుతుంది. ఈ విధంగా అన్ని ఉత్పత్తి కారకాలను మార్పుచేసి ఉత్పత్తిని పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు. ఉత్పత్తి కారకాలన్నింటిని మార్పుచేయడాన్ని తరహాలో మార్పు అంటారు. ఉత్పత్తిలో మార్పులను ప్రతిఫలాలు అంటారు. అందువల్ల దీనిని తరహాననుసరించి ప్రతిఫలాల సూత్రం అంటారు. ఇది దీర్ఘకాలంలో ఉత్పత్తిలో వచ్చే అనుపాతపు మార్పు మరియు ఉత్పాదకాలలో వచ్చే అనుపాతపు మార్పుకు మధ్య ఉన్న నిష్పత్తి సంబంధాన్ని తరహాననుసరించి ప్రతిఫలాలు సూత్రం వివరిస్తుంది.

1. ప్రమేయాలు

ఎల్ఆర్ఎస్ సూత్రము ఈ క్రింది ప్రమేయాలు పై ఆధారపడి ఉంటుంది. అవి

a. ఉత్పత్తి కారకాలు అన్ని చర కారకాలు

zero, then TP is maximum and AP is decreasing. When MP is negative then TP starts decreasing and AP decreases further. These all are shown in Table 3.2.1 and its corresponding Figure 3.2.1.

5. Importance of Law of Variable Proportions

1. The theory of population by Malthus is based on this law. According to Malthus, the increment of food is less than population.
2. Ricardian rent theory is based on this law.
3. The law of diminishing returns is also the base for the marginal productivity theory.
4. A producer can know the quantity of equilibrium production by the help of this law. The equilibrium production happens on that point where the increased level of marginal production is equal to marginal income.
5. This law is useful to find out the reasons for the presence of disguised unemployment in less developed countries.

3.2.4 The Law of Returns to Scale (LRS)

The Law of Returns to Scale (LRS) explains what happens to the output in a production when all the input factors are changed when no factor is kept constant in the long-run period. The Law of Returns to Scale describes the relationship between outputs and the scale of factors in the long run when all the factors are increased in the same proportion.

1. Assumptions

The following are the assumptions under LRS.

a. All the factors are variable factors.
b. The analysis is based on long-run period.
c. Technological changes are absent.
d. Perfect competition prevails.
e. It should be possible to increase all the factors in the same proportion.
f. The output is measured in physical units.

b. ఈ సూత్రం దీర్ఘకాలిక విశ్లేషణ పై ఆధారపడి ఉంటుంది

c. సాంకేతిక పరమైన మార్పులు ఉండవు.

d. పరిపూర్ణ పోటీ మార్కెట్ పరిస్థితులు ఉంటాయి.

e. ఒకే అనుపాతంలో అనుబంధ కారకాలను పెంచడం సాధ్యమవుతుంది.

f. ఉత్పత్తిని భౌతికయూనిట్లలో కొలుస్తారు.

పై ప్రమేయాల ప్రకారం, ఉత్పత్తి కారకాలను ఒకే అనుపాతంలో పెంచినప్పుడు, ఉత్పత్తి స్థాయిని విస్తరించినప్పుడు, దానికి అనుగుణంగా వస్తూత్పత్తిలో వచ్చే అనుపాతపు మార్పు మూడు దశల్లో చూపిస్తుంది. మొదటి దశలో ఉత్పత్తి కారకాలలో వచ్చిన అనుపాతపు మార్పుకు అనుగుణంగా వస్తూత్పత్తిలో వచ్చే అనుపాతపు మార్పు ఎక్కువగా ఉటుంది. దీనిని పెరుగుతున్న ప్రతిఫలాలు అని, రెండవ దశలో ఉత్పత్తి కారకాలలో వచ్చిన అనుపాతపు మార్పుకు అనుగుణంగా వస్తూత్పత్తిలో వచ్చే అనుపాతపు మార్పు సమానంగా ఉంటే దీనిని స్థిర ప్రతిఫలాలు అని మూడవ దశలో ఉత్పత్తి కారకాలలో వచ్చిన అనుపాతపు మార్పుకు అనుగుణంగా వస్తూత్పత్తిలో వచ్చే అనుపాతపు మార్పు తక్కువగా ఉంటే తగ్గుతున్న ప్రతిఫలాలు అంటారు. వీటిని పట్టిక 3.2.2 మరియు పటం 3.2.2 సహాయంతో తరహాననుసరించి వచ్చే ప్రతిఫలాల సూత్రాన్ని వివరించవచ్చు.

ఉత్పత్తి స్థాయిలో ఒక యూనిట్ శ్రమను 2 ఎకరాల భూమి ఉపయోగించి 8 వస్తువును ఉత్పత్తి చేయగలిగింది. పట్టిక 3.2.2లో స్పష్టంగా తెలుపుతుంది. ఉత్పత్తి స్థాయి రెట్టింపు అయినప్పుడు ఉత్పత్తిని పెంచడానికి (2 శ్రామికులు + 4 ఎకరాల భూమి) ఉపయోగించి 17 వస్తువులను ఉత్పత్తి చేయగలిగింది. మొత్తం రాబడి రెట్టింపు కంటే ఎక్కువ అవుతుంది. పరిమాణం మూడు రెట్లు పెరిగితే ఉత్పత్తి మూడు రెట్లు ఎక్కువ పెరిగింది. ఈ దశను పెరుగుతున్న ప్రతిఫలాలు అంటారు.

ఉత్పత్తి స్థాయి మరింత విస్తరించబడినందున, మొత్తం ప్రతిఫలాలు పెరుగుతుంది, తద్వారా ఉపాంత ప్రతిఫలాలు స్థిరంగా ఉంటాయి. ఇది ఉత్పత్తి తరహాలో 4వ, 5వ యూనిట్ల రూపంలో స్పష్టంగా కనిపిస్తుంది, (4 శ్రామికులు +8 ఎకరాల భూమి), (5 శ్రామికులు +10 ఎకరాల భూమి) 11 ఉపాంత ప్రతిఫలాలు పెరిగితే దానిని స్థిర ప్రతిఫలాలు అంటారు.

Under the above assumptions, when all inputs are increased in the sameproportions and the scale of production is expanded, the effect on output shows in three stages. In the first stage, there is increasing returns to scale because the increase in total output is more than proportional to the increase in all inputs. In the second stage, returns to scale will become constant, as the increase in total output is an exact proportion to the increase in all factor. In the third stage, returns to scale diminish because the increase in output is less than proportionate to the increase in factor.

The Principle of returns to scale can be explained with the help of following Table 3.2.2 and Figure 3.2.2.

Table : 3.2.2 : Returns to Scale

Units	Scale of Production		Total	Marginal Returns	Stage Returns
	Labour	Land			
1	1	2	8	8	Increasing Return
2	2	4	17	9	to Scale
3	3	6	27	10	
4	4	8	38	11	Constant Return
5	5	10	49	11	to Scale
6	6	12	59	10	Diminishing
7	7	14	61	9	Returns to Scale
8	8	16	76	8	

In the Table 3.2.2 clearly reveals that when the scale of production is one labour +2 acres of land, total output is 8. To increase output when the scale of Production is doubled (2 labour +4 acres of land) total returns are more than doubled i.e. it becomes 17. If the scale is trebled the output went up by more than three times. This stage is as increasing returns.

స్థాయిని మించి ఉత్పత్తి స్థాయి పెరగడం వల్ల ప్రతిఫలం తగ్గుతుంది. 6వ, 7వ, 8వ యూనిట్ల విషయంలో, (6 శ్రామికులు +12 ఎకరాల భూమి), (7 శ్రామికులు +14 ఎకరాల భూమి) మరియు (7 శ్రామికులు +14 ఎకరాల భూమి) ఉత్పత్తి కారకాల పెరుగుదల కంటే ఉత్పత్తి పెరుగుదల తక్కువ అనుపాతంలో ఉంటే వచ్చే ప్రతిఫలాలను క్షిణ ప్రతిఫలాలు అంటారు. ఈ మూడు ప్రతిఫలాలను రేఖాచిత్రంలో చూపిన ఉత్పత్తి కారకాల యొక్క ఉపాంత ఉత్పత్తి సహాయంతో సూచించవచ్చు. పట్టికలో ఉన్న సమాచారాన్నే తరహాననుసరించి ప్రతిఫలాల సూత్రంను చిత్రం 3.2.2 ద్వారా తెలియజేయవచ్చును. X-అక్షంపైన ఉత్పత్తి తరహాను, Y-అక్షం పైన ఉపాంత ప్రతిఫలాలు చూపడం జరిగింది. A,B,C, మరియు D బిందువులు తరహాననుసరించి ప్రతిఫలాలను తెలియచేసే రేఖ. ఈ రేఖను గమనిస్తే ఉత్పత్తి కారకాల పరిమాణం పెరుగుతున్న కొద్ది ఉపాంత ఉత్పతి AB భాగం ద్వారా సూచించబడే రేఖ తరహాననుసరించి పెరుగుతున్న ప్రతిఫలాలను, BC భాగం ద్వారా సూచించబడే రేఖ X-అక్షానికి సమాంతరంగా ఉన్న భాగం తరహాననుసరించి స్థిర ప్రతిఫలాలను, చివరగా CD భాగం ద్వారా సూచించబడే రేఖ తరహాననుసరించి తగ్గుతున్న ప్రతిఫలాలను తెలియచేస్తాయి.

2. వివిధ దశలకు కారణాలు (తరహాననుసరించి ప్రతిఫలాలకు కారణాలు)

ఇప్పుడు ఉత్పత్తిదారుడు పెరుగుతున్న ప్రతిఫలాలను, స్థిర ప్రతిఫలాలను మరియు తగ్గుతున్న ప్రతిఫలాలను పొందడానికి కారణాలేమిటో తరహాననుసరించి ప్రతిఫలాల సూత్రం ద్వారా విశ్లేషిద్దాం.

a. తరహాననుసరించి పెరుగుతున్న ప్రతిఫలాలు (Increasing Returns to scale). పెరుగుతున్న ప్రతిఫలాలు మొదటి దశలో పొందడానికి సంస్థ పొందే కొన్ని ఆదాలు అవి అవిభాజ్యత, ప్రత్యేకీకరణ, నిర్దిష్ట ఆదాలు వివిధ కారణాల వల్ల వస్తుంది. అవిభాజ్యత అంటే నిర్దిష్ట కారకం వివిధ చిన్న పరిమాణాలలో అందుబాటులో ఉండదు మరియు కొన్ని కనీస పరిమాణాలలో మాత్రమే అందుబాటులో ఉంటుంది. యంత్రాల నిర్వహణ, శ్రమ మొదలైన అంశాలు విడదీయరానివి, ఈ కారకాలను వాటి గరిష్ట సామర్థ్యానికి ఉపయోగించడం ద్వారా వాటి విస్తరణ ఫలితంగా సంస్థకు ప్రతిఫలం పెరుగుతుంది. ప్రత్యేకీకరణ, శ్రమ విభజనను ప్రవేశపెట్టడం వల్ల సంస్థ సామర్థ్యం పెరిగి తద్వారా ఇది అధిక ఉత్పాదకతకు దారితీస్తుంది. అంతే కాకుండా ఈ దశలో ప్రతిఫలాలు పెరగడానికి అంతర్గత మరియు బహిర్గత ఆదాలు కూడా కారణం.

As the scale of production is further expanded, the total returns would increase is such a way that marginal returns would become constant. It is evident form 4th and 5th units of scale of production, (4 labour +8 acres of land) and (5 labour +10 acres of land) the marginal returns are 11, i.e., the returns to scale are constant.

The increase in the scale of production beyond this level will lead to diminishing returns. In case of 6th 7th and 8th units, are (6 labour +12 acres of land), (7 labour +14 acres of land) and (7 labour +14 acres of land) the total returns increase at a less than proportionate and marginal will decline and hence, the returns are diminishing in this stage. We can represent the three types of returns to scale with the help of marginal product of factors of productions shown in the diagram.



Figure - 3.2.2 : Three stages of returns to Scale

In the figure-3.2.2 the law of returns to scale is graphically depicted. Scale of production is taken on X-axis, Returns to Scale on Y-axis. A, B, C, and D curve represent returns to scale. Initially when scale of production is going up, there are increasing returns which is indicated by AB portion of the curve where there is positive slope. Then comes the constant returns where the line is parallel to X-axis indicated by the line BC. Finally diminishing returns are represented by CD portion of the curve, where there is negative slope.

b. **తరహాననుసరించి స్థిర ప్రతిఫలాలు** (Constant Returns to scale) తరహాననుసరించి పెరుగుతున్న ప్రతిఫలాలు ఎక్కువ కాలం కొనసాగదు. సంస్థ మరింత విస్తరణ కారణంగా, సంస్థ ఉత్పత్తి కారకాలను ఒకే నిష్పత్తిలో పెంచినప్పుడు దాని నుండి వచ్చే ఉత్పత్తి కూడా ఒకే నిష్పత్తిలో పెరుగుతుంది దీనిని స్థిర ప్రతిఫలాలు అని అంటారు. ఉత్పత్తి కారకాల అవిభాజ్యతలు లేకపోవటం, శ్రమ విభజన పూర్తి స్థాయిలో ప్రవేశ పెట్టటం వల్ల స్థిర ప్రతిఫలాలువస్తాయి.

c. **తరహాననుసరించి తగ్గుతున్న ప్రతిఫలాలు** (Diminishing Returns to scale) సంస్థ ఉత్పత్తి కారకాలను ఒకే నిష్పత్తి లో పెంచినప్పుడు దాని నుండి వచ్చే ఉత్పత్తి కూడా తక్కువ నిష్పత్తిలో ఉంటే దీనిని తరహాననుసరించి తగ్గుతున్న ప్రతిఫలాలు అని అంటారు. ఈ దశలో ప్రతిఫలం అంతిమంగా క్షీణించే ధోరణిని చూపుతుంది. కారణం అవిభాజ్యతలు ఏర్పడటం, తక్కువ నాణ్యత ఉన్న ఉత్పత్తి కారకాలను ఉపయోగించటం, వనరులపై ఒత్తిడి పెరగటం వలన తక్కువ ప్రతిఫలాలు వస్తాయి. దీనివలన అంతర్గత మరియు బహిర్గత ఆదాలు చాలా వరకు ఉత్పన్నమవుతాయి, దీని ఫలితంగా ప్రతిఫలం తగ్గుతుంది. అంతర్గత ఆదాలు వలన పెద్ద సంఖ్యలో కారకాల మధ్య పర్యవేక్షణ మరియు సమన్వయాన్ని కలిగి ఉంటాయి. బహిర్గత ఆదాలు వలన నైపుణ్యం కలిగిన శ్రామికులు, భూమి, మూలధనం మొదలైన వాటికి ఎక్కువ డిమాండ్‌ను కలిగి ఉంటాయి. ఫలితంగా ఉత్పత్తి కారకాల యొక్క వ్యయాలు అధికమౌతాయి. ఈ కారకాలన్నీ వ్యయాన్ని, సంస్థల విస్తరణ పెంచుతాయి వీటి వలన తరహాననుసరించి తగ్గుతున్న ప్రతిఫలాలకు దారి తీస్తుంది.

3.2.5 సమోత్పత్తి – తరహాననుసరించి ప్రతిఫలాలు

తరహాననుసరించి ప్రతిఫలాల భావనను సమోత్పత్తి లేదా సమోత్పత్తి వక్రరేఖల సహాయంతో బాగా అర్థం చేసుకోవచ్చు. ఒకే స్థాయి ఉత్పత్తిని ఇచ్చే రెండు కారకాలను (శ్రమ మరియు మూలధనం) తెలియచేయు రేఖలను సమోత్పత్తి రేఖలు అంటారు. ఐసో అంటే సమానం, క్వాంట్ అంటే పరిమాణం లేదా సంతృప్తి కలిగిన పరిమాణం. తరహాననుసరించిన ప్రతిఫలాలు మూడు రకాలుగా ఉండవచ్చునని ఇది వరకే తెలియచేయడం జరిగింది అవి పెరుగుతున్న, స్థిర మరియు క్షిణ ప్రతిఫలాలు పటం

2. Reasons for Different Stages

Now let us try to understand why the returns to scale first increase, then remain constant and then diminish. Let us analyses each of the laws of returns.

a. Increasing Returns to Scale

In the first stage returns to scale is increasing because of various reasons like indivisibility, specialization and certain economies of scale, Indivisibility means certain factor are not available in vary small sizes and are available only in certain minimum sizes. Factors like machines management, labour etc. are indivisible and by using these factors to their maximum capacity when their expansion of the firm results in increasing returns to scale. Increasing returns also occur because of introduction of specialization and division of labour due to expansion of the firm. Because of specialization efficiency increases and thus it results in higher productivity. Internal and external economies are other reasons for increasing returns in the initial stages.

b. Constant Returns to Scale

Increasing returns to scale do not continue for a long period. As there is further expansion of the firm, the economies of scale of the firm are counter balanced by the diseconomies of scale. Returns increase at the same proportion as that of scale this will be there for a brief period.

c. Decreasing Returns to Scale

In the final stage returns ultimately show declining trend. This is because of indivisible factors become inefficient and less productive. Internal and external diseconomies arise to a greater extent which results in declining returns. Internal diseconomies include supervision and coordination among

3.2.3, 3.2.4 మరియు 3.2.5 లో చూపిన విధంగా ఉత్పత్తి విస్తరణ మార్గంలో వరుస సమోత్పత్తుల రేఖల మధ్య దూరం ఆధారంగా తరహాననుసరించి ప్రతిఫలాలను అంచనా వేయవచ్చు లేదా కొలవచ్చు.

ఉత్పత్తి కారకాలతో వచ్చిన అనుపాతపు మార్పుకు అనుగుణంగా వస్తూత్పత్తిలో వచ్చే అనుపాతపు మార్పు కంటే ఎక్కువగా ఉంటే దానిని తరహాననుసరించి పెరుగుతున్న ప్రతిఫలాలు అని పటం 3.2.3లో చూపబడింది, ఇక్కడ విస్తరణ మార్గంలో వరుస సమోత్పత్తుల రేఖల మధ్య దూరం తగ్గుతుంది అంటే AB>BC.

ఉత్పత్తి కారకాల అనుపాతపు మార్పుకు అనుగుణంగా వస్తూత్పత్తిలో వచ్చే అనుపాతపు మార్పు సమానంగా ఉంటే దానిని తరహాననుసరించి స్థిర ప్రతిఫలాలు అని పటం 3.2.4లో చూపబడింది, ఇక్కడ విస్తరణ మార్గంలో వరుస సమోత్పత్తుల రేఖల మధ్య దూరం సమానంగా ఉంటుంది అంటే AB=BC.

ఉత్పత్తి కారకాల అనుపాతపు మార్పుకు అనుగుణంగా వస్తూత్పత్తిలో వచ్చే అనుపాతపు మార్పు తక్కువగా ఉంటే దానిని తరహాననుసరించి తగ్గుతున్న ప్రతిఫలాలు అని పటం 3.2.5 లో చూపబడింది, ఇక్కడ విస్తరణ మార్గంలో వరుస సమోత్పత్తుల రేఖల మధ్య దూరం పెరుగుతోంది అంటే AB<BC.

3.2.6 తరహాననుసరించి వచ్చే ఆదాలు (Economies of Scale)

తరహాననుసరించి వచ్చే ఆదాలు విశ్లేషణ పెద్ద తరహా ఉత్పత్తితో ముడిపడి ఉంటుంది. ఈ రోజుల్లో, పెద్ద తరహా ఉత్పత్తిని అందించే సాధారణ ధోరణి ఉంది, క్రమబద్ధీకరించ బడిన వస్తువుల పెద్ద తరహా ఉత్పత్తి రోజు క్రమంగా మారింది. పెద్ద తరహా ఉత్పత్తి ప్రయోజనకరంగా మరియు ఆర్థికంగా ఉంటుంది. వారు సంస్థ పరిమాణంతో సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉన్నారు. అవి సంస్థకు లాభం. ఉత్పత్తి వ్యయాన్ని అణిచివేసేందుకు, వాంఛనీయ పరిమాణాన్ని ఏర్పాటు చేయడానికి సహాయపడతాయి. అవి సంస్థ వృద్ధికి, అభివృద్ధికి చాలా సహాయపడతాయి. *Prof. Marshall* ప్రకారం, సంస్థల తరహా పెరుగుతూ ఉంటే, సంస్థలకు రెండు రకాలైన ఆదాలు లభిస్తాయి. అవి అంతర్గత ఆదాలు మరియు బహిర్గత ఆదాలు.

1. అంతర్గత ఆదాలు

సంస్థ తన ఉత్పత్తి పెంచినప్పుడు కొన్ని ప్రయోజనాలుంటాయి. శ్రమ విభజన మరియు ప్రత్యేక యంత్రాంగాన్ని ఉపయోగించడం వల్ల అంతర్గత ఆదాలు ఏర్పడతాయి. ఒక సంస్థ తరహా పరిమాణం పెరిగినపుడు ఆ సంస్థకు మాత్రమే వచ్చే ఆదాలను అంతర్గత ఆదాలు అంటారు. సంస్థలు పొందే అంతర్గత ఆదాలు అవి కింది వివిధ రకాలుగా ఉంటాయి.

large number of factors. External economies include more demand for skilled labour, land, capital etc. which results is higher factor costs. All these factors raise the cost and the expansion of the firms leads to decreasing returns to scale.

3.2.5 Iso-quants and Returns to Scale

The concept of return to scale can be well understood with the help of Isoquant or iso-product curves. An isoquant is the combination of two inputs (labour and capital) that give the same level of output. Iso means equal and quant means quantity that is same quantity or same satisfaction. We knew that the returns to scale are three types such as increasing, constant and decreasing. We can say the type of returns to scale based the distance between the successive isoquants along the expansion path of production as shown in Figures 3.2.3 to 3.2.5.

The increasing returns to scale i.e. proportionate rise in output is higher than the proportionate change in inputs is shown in Figure 3.2.3 where the distance between the successive isoquants along the expansion path is decreasing i.e. AB > BC.

The constant returns to scale i.e. proportionate rise in output is equal to the proportionate change in inputs is shown in Figure 3.2.4 where the distance between the successive isoquants along the expansion path is same i.e. AB = BC.

The decreasing returns to scale i.e. proportionate rise in output is lower than the proportionate change in inputs is shown in Figure 3.2.5 where the distance between the successive isoquants along the expansion path is increasing i.e. AB < BC.

a. సాంకేతిక ఆదాలు

భారీ తరహాను కలిగి ఉన్న సంస్థలు ఉత్పత్తి ప్రక్రియలో ఎక్కువ సామర్థ్యం కలిగిన పెద్ద యంత్రాలను మరియు ఆధునాతన పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తుంది. ఇది ఉత్పత్తిని వేగంగా పెంచుతుంది, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తుంది. మూలధన తీవ్రత ఎక్కువ, ఎక్కువ ఉత్పత్తి. భారీ సంస్థలు మాత్రమే శ్రమ విభజన, ఉన్నత సాంకేతిక పద్ధతులు, అధిక ప్రత్యేకీకరణ వంటి నిర్దిష్ట ఆదాలు పొదగలుగుతుంది.

b. నిర్వాహక ఆదాలు

పెద్ద సంస్థలు ప్రత్యేక నైపుణ్యం కలిగిన నిర్వాహకులను నియమించు కుంటున్నం దువల్ల ప్రతి విభాగానికి ప్రత్యేకంగా నిపుణులను అధిపతులుగా నియమించ-వచ్చును. దీనివల్ల ప్రతి విభాగంలో శ్రమ విభజన, ఉత్పాదకత సామర్థ్యం, ఉత్పత్తి పెరిగి ఉత్పత్తికయ్యే యాజమాన్యపు వ్యయం తగ్గుతుంది.

c. మార్కెటింగ్ ఆదాలు

పెద్ద తరహా ఉత్పత్తి చేయు సంస్థలు ముడి సరుకులు కొనటం లోను, తయారైన వస్తురాశిని అమ్మటంలోను ఆదాలను పెంచుతాయి. తక్కువ ధరలకు ముడిసరుకును టోకుగా కొనుగోలు చేయడం ద్వారా సంస్థలు ఆదాలను పొందుతాయి. ఇది పెద్ద ఎత్తున వస్తువులను రవాణా చేస్తుంది, రవాణా రాయితీని పొందుతుంది. ఇది తన ఉత్పత్తిని ప్రచారం చేయడం ద్వారా దాని ఉత్పత్తిని సమర్థవంతంగా మార్కెట్ చేయగలదు. సంస్థ తన విక్రయాలను పెంచుకోవడానికి అనేక మంది అమ్మకపు సిబ్బందిని నియమించవచ్చును. పెద్ద సంస్థలు మాత్రమే అలా చేసే సౌలభ్యాన్ని కలిగి ఉంటాయి, మరియు మార్కెటింగ్ యొక్క ఆదాలను పొందగలవు.

d. ఆర్థికపరమైన ఆదాలు

పెద్ద తరహా ఉత్పత్తి చేసే సంస్థలకు మార్కెట్లో పెట్టుబడి ఎక్కువగా లభ్య మౌతుంది. ఎందుకంటే సంస్థకు మార్కెట్లో మంచి గుర్తింపు, గుడ్ విల్ మొదలైనవి ఉంటాయి. అందువల్ల క్యాపిటల్ మార్కెట్ నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులభంగా నిధులను సమీకరించుకోవచ్చు.

e. నష్టభయాన్ని భరించే ఆదాలు

పెద్ద సంస్థలు తమ ఉత్పత్తిని వివిధ వస్తువులకు, సేవలకు విస్తరిస్తాయి.



Fig.3.2.3 : Increasing Returns to scale



Fig.3.2.4 : Constant Returns to Scale



Fig. 3.2.5 : Decreasing Returns to Scale

3.2.6 Economies of Scale

The analysis of the economies of scale is associated with large scale production. Now-a-days, there is a general tendency to provide production on large scale basis mass production of systematized goods has become the order of the day. Large scale production is beneficial and economical in nature. They have close relationship with the size of the firm. They are gain to a firm. They help to repress production cost and establish

అందువల్ల ఒక వస్తువులో నష్టం వాటిల్లినప్పటికీ దానిని ఇతర వస్తువుల లాభంతో భర్తీ చేసుకొగలుగుతారు. ఏదైనా ఉంటే, వారు ఇతర వస్తువుల ఉత్పత్తి ద్వారా సంపాదించే లాభాలతో ఒకటి లేదా రెండు వస్తువులను ఏర్పరచవచ్చు, తద్వారా వారు మార్కెట్లో తమ గుర్తింపును కాపాడుకోవచ్చు.

పైన పేర్కొన్న కారణాల వలన చిన్న తరహా సంస్థలతో పోల్చినప్పుడు పెద్ద తరహా సంస్థల సగటు వ్యయం తక్కువగా ఉంటుంది. అందువలన చిన్నతరహా సంస్థలకు రాని ఆదాలు పెద్ద తరహా సంస్థలకు మాత్రమే వస్తాయి. ఈ విధంగా వచ్చే ఆదాలే అంతర్గత ఆదాలు.

2. బహిర్గత ఆదాలు: (External Economies)

బహిర్గత ఆదాలు స్థానికీకరణతో ముడిపడి ఉన్నాయి. పరిశ్రమ యొక్క పరిమాణం పెరుగుతుంటే ఆ పరిశ్రమలో ఉన్న సంస్థలన్నింటికీ కొన్ని ఆదాలు వస్తాయి. ఈ ఆదాలను బహిర్గత ఆదాలు అంటారు. ఒక సంస్థ పెరగటం వల్ల పరిశ్రమ కింద అనేక సంస్థలు పెరిగినపుడు, పరిశ్రమ క్రింద ఉన్న అన్ని సంస్థలకు లభించే ఆదాలను బహిర్గత ఆదాలు అంటారు.

a. కేంద్రీకృత ఆదాలు

ఒక నిర్దిష్ట ప్రాంతంలో పరిశ్రమ కేంద్రీకృతమైనప్పుడు, అనేక పరిశ్రమ క్రింద ఉన్న సంస్థలు నైపుణ్యం కలిగిన శ్రామికులు, రవాణా, కమ్యూనికేషన్, వంటి కొన్ని సౌకర్యాలను పొందుతాయి. విద్యుత్, నీటిపారుదల మెరుగుపడుతుంది. బ్యాంకింగ్, ఆర్థిక సంస్థలు, భీమా, ముడి పదార్థాలు వంటి ఇతర సౌకర్యాలు తక్కువ ధరకు, హోల్‌సేల్ సప్లయ్ చేయబడతాయి. ఈ సౌకర్యాల కారణంగా, పరిశ్రమ క్రింద ఉన్న సంస్థల ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉంటుంది. **ఉదాహరణ**: అనుబంధ పరిశ్రమలు, అనుషంగిక పరిశ్రమలు, కాటన్ టెక్స్‌టైల్ సంస్థలు చాలా వరకు ముంబై, సూరత్ చుట్టూ ఉన్నాయి. సాఫ్ట్‌వేర్ కంపెనీల యూనిట్లు బెంగళూరులో ఉన్నాయి.

b. సమాచార ఆదాలు

పరిశ్రమలో సంస్థల సంఖ్య విస్తరిస్తున్న కొద్దీ, వాటి మధ్య సమిష్టి సహకార ప్రయత్నాలు పెరుగుతాయి. ఉత్పత్తికి సంబంధించి తాజా సమాచారాన్ని అందించే ఇన్స్టిట్యూట్ ద్వారా పరిశోధనా జర్నల్లు ప్రచురించవచ్చు. కొత్త టెక్నాలజీ, కొత్త మార్కెట్లు, ఎగుమతి వంటి పరిశ్రమకు కావలసిన

an optimum size. They help a lot to the development and growth of a firm. According to Prof.Marshall, these economies are of two types, they are Internal Economies and External Economies.

1. Internal Economies

Internal economies are those which accrue to the firm when the firm expands its output division of labour and the specialized machinery at higher levels of output. They are internal in the sense that they accrue to the firm when its own output. The following are the various types of internal economies.

a. Technological Economies

Large firms can afford heavy and modern machinery in the production process. These machines in general, have huge installed production capacities. That increases output rapidly and lowers the cost of production. Higher the capital intensity, more is the output. Large business firms get certain advantages like increased dimensions, liked processes, superior technique and increased specialization.

b. Managerial Economies

A large firm can afford to go for specialization in management and appoint specialists for each department. This results in better efficiency in each department and better returns. In addition to that, even among labour, they can go for division of labour which results in higher productivity and lower cost of production.

c. Marketing Economies

Large business firms always have the convenience of buying and selling better terms. Firms can realize economies through wholesale purchase of raw material at cheaper prices. It transports it goods on a large-scale basis and hence gets transport concession. It can also market its product effectively by advertising its product.

సమాచారాన్ని అందరు కలసి సేకరించవచ్చును. ఇది సంస్థలు తమ ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచుకోవడానికి మరియు ఖర్చులను తగ్గించుకోవడానికి సహాయపడుతుంది.

c. ప్రత్యేకీకరణ ఆదాలు

వస్తువు యొక్క ఉత్పత్తిని వివిధ భాగాలుగా విభజించి ఒక్కొక్క భాగాన్ని ఒక్కొక్క సంస్థ చేపట్టవచ్చు. దీనివల్ల ప్రత్యేకీకరణ జరిగి ఉత్పత్తి సమర్థవంతంగా జరుగుతుంది. ఇది ఉత్పత్తిలో ప్రతి సంస్థ యొక్క ప్రత్యేకత మరియు పనితీరును మెరుగుపరుస్తుంది. ఈ రకమైన శ్రమ విభజన మరింత ఉత్పత్తిని ఉత్పత్తి చేయడానికి మరియు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. పరిశ్రమకు ప్రయోజనం చేకూర్చే ప్రత్యేకీకరణ వచ్చే ఆదాలు రెండు రకాలుగా ఉన్నాయి. అవి నిలువుగా విడిపోవడం మరియు సమాంతరంగా విడిపోవడం.

d. సంక్షేమ పరమైన ఆదాలు

పరిశ్రమ పెరగటం వల్ల సంస్థలన్ని కలిపి పరిశ్రమలోని శ్రామికులకు వివిధ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చును. అన్ని సంస్థలు కలసి హౌసింగ్ కాలనీలు, విద్య, వైద్యం మొదలైన సౌకర్యాలను అందించ వచ్చును. ఇది శ్రామికుల ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచడానికి, ఉత్పత్తిని పెంచడానికి, ఖర్చులను తగ్గించడానికి దారితీస్తుంది.

3.2.7 నష్టదాయకాలు

సంస్థ యొక్క దీర్ఘకాల సగటు వ్యయాలు పెరిగినప్పుడు నష్టదాయకాలు సంభవిస్తాయి. ఒక సంస్థ లేదా వ్యాపారం చాలా పెద్దగా పెరిగినప్పుడు ఇది జరగవచ్చు. మరో మాటలో చెప్పాలంటే, నష్టదాయకాలు పెద్ద సంస్థ వస్తువుసేవలను అధిక ధరలకు ఉత్పత్తి చేయడానికి కారణమవుతాయి. ప్రారంభ దశలో సంస్థ విస్తరణ దాని ఆర్థిక వ్యవస్థలకు ప్రయోజనాలను అందిస్తుంది. నిర్దిష్ట పరిమాణానికి మించి విస్తరించడం సంస్థకు సమస్యను కలిగిస్తుంది. సంస్థ పరిమాణం చాలా పెద్దదిగా మారినప్పుడు, పర్యవేక్షక సమస్యలు తలెత్తుతాయి, అధికారాలను అప్పగించడం వల్ల నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం అవుతుంది, వివిధ యూనిట్ల పారిశ్రామిక అశాంతి మధ్య సమన్వయ లోపం ఏర్పడుతుంది. సంస్థపరిమాణం నష్టదాయకాలు రెండు రకాలు అవి 1. అంతర్గత నష్టదాయకాలు 2.బహిర్గత నష్టదాయకాలు.

Butter sales promotional activities can be taken up by firm to push up its sales. Only large firms can have the convenience to do so and able to reap the economies of marketing.

d. Financial Economies

A large firm can procure collection and timely from the financial institution because of its size and good will. It can easily raise funds from the capital market without any difficulty.

e. Risk Bearing Economies

A large firm is in a better position in spreading the risk. Therefore, even if there is a loss in one item of goods. It can be covered by profit in other goods. They can compensate the loss, if any, form one or two commodities with the profits they earn form the production of other commodities, thereby they can protect their identity in the market.

All the above mentioned factors result in low average cost of large firms when compared to small firms and contribute to internal economies.

2. External Economies

External economies are associated with localization. External economies are the reward enjoyed by a firm because of the expansion of the industry. When a number of firms under an industry go up, all the firms under the industry enjoy and they certain benefits known as external economies. In this case, benefits are available for all the firms located at one place. They are

a. Centralized Economies

When an industry is centralized in a particular area, the firms under the industry get certain facilities like skilled labour, transportation, communication facilities. Power and irrigation will be improved. Other facilities like banking, financial institutions, and insurance, raw

It is nearly impossible to go through a typical day in a modern economy without being bombarded with advertising. Whether you are surfing the Internet, posting on Facebook, reading a magazine, watching television, or driving down the highway, some firms will try to convince you to buy its product. Such behaviour is a natural feature of monopolistic competition.When firms sell differentiated products and charge prices above marginal cost, each firm has an incentive to advertise to attract more buyers to its particular product. The amount of advertising varies substantially across products. Firms that sell highly differentiated consumer goods, such as over-the-counter drugs, perfumes, soft drinks, razor blades, breakfast cereals and dog food, typically spend between 10 and 20 percent of their revenue on advertising. Firms that sell industrial products, such as drill presses and communications satellites, typically spend very little on advertising. And firms that sell homogeneous products, such as wheat, salt, sugar, and crude oil, spend nothing at all.

For the economy as a whole, about 2 percent of total firm revenue is spent on advertising. This spending takes many forms, including advertisements on web sites, social media, television, radio, billboards and in newspapers, magazines, email etc.

4.4.5 సారాంశం

ఈ అధ్యాయంలో, ఏక స్వామ్యంలో పోటీ లక్షణాలు, స్వల్పకాలంలో సమతౌల్యం (వ్యక్తిగత సమతౌల్యం), దీర్ఘకాలంలో సమతౌల్యం (గ్రూప్ ఈక్విలిబ్రియం) గురించి వివరించబడింది. అమ్మకం ఖర్చు, ప్రకటన ఖర్చు మధ్య వ్యత్యాసాన్ని వివరించారు.

4.4.5 Summary

In this chapter, the characteristics of the Monopolistic Competition, equilibrium in the short run (individual equilibrium) and long run equilibrium (Group equilibrium) were explained. The difference between selling cost and advertisement were explained.

GLOSSARY

1. **Advertisement Costs:** Costs incurred in the process of advertisement. Activity designed to sell products. It seeks to attract the attention of potential customers, inform them of the existence and attributes of a product and persuade them to start or continue to buy it. It works via the media, i.e., newspapers or television, by shop displays, posters or mail shots, or through the actual design of products themselves and their packaging.

2. **Excess capacity:** Equipment in excess of the amount firms find it economic to maintain, given their expectations of demand for their products. Firms normally aim to have equipment capable of producing more than the average expected demand for their products: this is to allow for random fluctuations or expected growth in demand and for occasional breakdowns of equipment. All capacity costs money to maintain, excess capacity is that which is not worth the maintenance costs and so is likely to be scrapped.

3. **Product differentiation:** The marketing of generally similar products with minor variations which make them imperfect substitutes for consumers. This may involve real difference in material, design, workmanship or other aspects of quality or differences in advertising and the reputation of producers for quality and reliability. Product differentiation is associated with the use of trade-marks and 'brand names'.

4. **Selling costs:** Costs incurred in the process of selling products. This covers items such as the cost of advertisements on hoardings or in the media., exhibiting at trade fairs, or employment of representatives or door-to-door salesmen. It does not normally cover the costs of design and quality control though these may be more important than selling costs on making products marketable.

Test Your Understanding:

1. In the context of monopolistic competition which one of the following of the statements is correct.

   a) Firm has full control over price

   b) Freedom of entry and exit

   c) Horizontal straight line in demand curve of the firm

   d) Selling costs do not exist

2. Compared with, a firm's demand curve under monopoly with monopolistic competition is

   a) Equally elastic

   b) Less elastic

   c) More elastic

   d) Infinitely elastic

3. When a firm is in monopolistic competition raises its price, it

   a) losses all of its customers (sales drop to zero)

   b) losses many, but not all of its customers

   c) very few customers

   d) loses no customers at all

4. Firms in any market structure should maximize economic profit where

   a) price equals marginal cost

   b) total revenue is maximized

   c) average total cost is minimized

   d) marginal revenue equals marginal cost

5. Which of the following industries is most likely to be monopolistically competitive?

   a) The automobile industry

   b) The steel industry

   c) The car repair industry

   d) The electrical generating industry

Answers : 1. a 2. b 3.b 4.d 5.c

E-CORNER

1. Inefficiency Under Monopoly and Equilibrium Under Monopolistic Competition

http://ndl.iitkgp.ac.in/document/QUFaeXV6Um80MWE2ampEOTNJZElGTnN4Qmk3bmNoWitDRXc2RkFtcnBzdTBFemlFT1ljNTVWcmIzdFBlZFlFL08zbVphMnJlRlF1WjBWYndSQVM5NXc9PQ

2. Selling cost and excess capacity in Monopolistic competition

http://ndl.iitkgp.ac.in/document/QUFaeXV6Um80MWE2ampEOTNJZElGTnN4Qmk3bmNoWitDRXc2RkFtcnBzdFZvS2tlTUJEY0tLM2w3eWRkTGZEUTFTV1NacHU2c2JNcGJJY1pZcW9Jbmc9PQ

Activity:

1. Make a list of the industries that you feel are candidates for the title "natural monopoly." Then review the different strategies for intervention to prevent exercise of monopoly power. What would you do about each industry on your list?

2. Explain why each of the following statements is false.

For each, write the correct statement.

a) A monopolist maximizes profits when MC = P.

b) The higher the price elasticity, the higher is a monopolist's price above its MC .

c) Monopolists ignore the marginal principle.

d) Monopolists will maximize sales. They will therefore produce more than perfect competitors and their price will be lower.

CHAPTER 4.5 : OLIGOPOLY

4.5.1 Introduction

Think that you wish to purchase a SIM card for your mobile phone. You would witness very few companies such as BSNL, Airtel, Vodafone and Jio are selling the SIM cards. Likewise you would see that few companies are operating in selling mobile phones in the market like Apple, Samsung, OnePlus, Vivo, Oppo etc. Similarly only few companies are operating in selling the products like cars, television, computer, steel, airways, soft drinks, soaps, toothpaste etc. Have you ever thought what is this market about? Why only few companies are operating in producing and selling the products mentioned? Why there are not so many sellers for these goods in the case of vegetables, home provisions, clothes etc.? How does the output and price determination take place in this market? What are the operating strategies in this market? To answer these questions we shall need to study the market called Oligopoly which is different from earlier studied markets such as perfect competition, monopoly and monopolistic competition. This chapter discusses the oligopoly market in terms of its meaning, features, types and two important models such as Cournot model and Kink demand model.

4.5.2 Meaning of Oligopoly

The term 'Oligopoly' is the combination of two Greek words such as *'Oligo'* meaning 'a few' and *'Pollein'* meaning 'to sell'. Hence Oligopoly means a few to sell or few sellers. Oligopoly market is the form of imperfect market situation where only few sellers but not many for a particular product. Sellers could be more than two but very few and certainly not many. Hence oligopoly is also called as competition among few. Its product can be either homogeneous or differentiated. There are no restrictions on the number of buyers.

Oligopoly market is quite different from two extreme markets such as perfect competition on one end and monopoly on the other end. However it is close to monopolistic competition but differs in many aspects which we proceed to study next. The duopoly market where only two sellers operate can be the simple form of oligopoly. Hence the oligopoly market is a more realistic market compared to all others.

అధ్యాయం 4.5: పరిమిత స్వామ్యం

4.5.1 పరిచయం

మీరు మీ మొబైల్ ఫోన్‌కు నెట్‌వర్క్ SIM కార్డ్‌ను కొనుగోలు చేస్తున్నారనుకోండి. అప్పుడు మార్కెట్లో BSNL, Airtel, Vodaphone మరియు Jio వంటి కొన్ని కంపెనీలు మాత్రమే ఆ సేవలను అమ్ముతుండటం గమనించవచ్చు. అదేవిధంగా మొబైల్ ఫోన్‌ల అమ్మకపు మార్కెట్‌లో Apple, Samsung, OnePlus, Vivo, Oppo వంటి కొన్ని కంపెనీలే అమ్మడాన్ని మీరు చూస్తారు. అదే విధంగా కొన్ని కంపెనీలు మాత్రమే కారు, టెలివిజన్, కంప్యూటర్, స్టీల్, విమానయానం, సాఫ్ట్ డ్రింక్స్, సబ్బులు, టూత్‌పేస్ట్‌లు మొదలైనవి వంటి ఉత్పత్తులను అమ్ముతుంటాయి. మీరు ఎప్పుడైనా ఈ మార్కెట్ గురించి ఆలోచించారా? పైన పేర్కొన్న వస్తుసేవలను ఉత్పత్తి చేసి అమ్మడం కొన్ని కంపెనీలు మాత్రమే ఎందుకు పనిచేస్తున్నాయి? ఎందుకు కూరగాయలు, గృహోపకరణాలు, వస్త్రాలు మొదలైన వస్తువుల మార్కెట్ వలే ఇక్కడ కూడా ఎందుకు ఎక్కువమంది అమ్మకందారుల ఉండకూడదు? ఈ మార్కెట్‌లో వస్తుసేవల ధర, పరిణామం నిర్ణయాలు ఎలా జరుగుతాయి? ఈ మార్కెట్‌లో ఆపరేటింగ్ వ్యూహాలు ఏమిటి? ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి మనం పరిమిత స్వామ్యం అనే మార్కెట్‌ని అధ్యయనం చేయాలి. ఇది ఇంతకు ముందు అధ్యయనం చేసిన సంపూర్ణ పోటీ, ఏకస్వామ్యం, ఏకస్వామ్య పోటీ మార్కెట్‌లకు భిన్నంగా ఉంటుంది. ఈ చాప్టర్ పరిమిత స్వామ్యం మార్కెట్‌ను – అర్థం, ముఖ్యమైన లక్షణాలు, ముఖ్యమైన రకాలు మరియు కింక్ డిమాండ్ మోడల్ వంటి ముఖ్యమైన మోడల్ గురించి చర్చిస్తుంది.

4.5.2 పరిమిత స్వామ్యం యొక్క అర్థం

Oligopoly అనే పదం 'Oligo' అంటే 'కొన్ని' మరియు 'Pollein' అంటే 'అమ్మడం' వంటి రెండు గ్రీకు పదాల కలయిక. అందువల్ల oligopoly లేదా పరిమిత స్వామ్యం అంటే అమ్మడానికి కొంతమంది మాత్రమే అమ్మకందారులు ఉండటం. పరిమిత స్వామ్యం అనేది అసంపూర్ణ మార్కెట్‌లో ఒక భాగం. ఇక్కడ ఒక నిర్దిష్ట ఉత్పత్తిని అమ్మడానికి ఇద్దరి కంటే ఎక్కువగా చాలా తక్కువ మంది అమ్మకందారులు మాత్రమే ఉంటారు. అందువల్ల పరిమిత స్వామ్యంను కొద్దిమంది మధ్య పోటీ మార్కెట్ అని కూడా అంటారు. దీని వస్తుసేవల ఉత్పత్తి సజాతీయంగా లేదా విభిన్నంగా ఉంటుంది. కొనుగోలుదారుల సంఖ్యపై ఎలాంటి పరిమితులు లేవు.

4.5.3 Features of Oligopoly

Oligopoly market has following special features-

1. ***Few sellers:*** Few sellers would be operating in oligopoly with many buyers. There is no specific ideal number about the number of sellers in this market. There can be more than two sellers but not many.
2. ***Interdependence:*** The distinguishing feature of oligopoly is the interdependence among the firms in their decision makings. The individual firm in this market must consider not only the market demand of its own product but also reactions of rival firms in the industry.
3. ***Importance of advertising and selling cost:*** It is a direct effect of interdependence of firms in oligopoly. Each firm has to attract new customers from the other side. This requires for the firms to incur cost on advertisement and sale promotions to enhance their customer base and market share.
4. ***Group behavior:*** Since there are only a few firms working in the oligopoly market, there is a possibility for working together or group behaviour by the firms in their decision making in order to avoid unhealthy competition.
5. ***Existence of price rigidity and non-price competition:*** The firms in the oligopoly market might stick to their own prices because of constant fear of retaliation from the rivals. Generally, if a firm increases its price of the commodity in the market, usually other rival firms do not follow it and hence attract the new customers because of their relatively lower price. Resultantly, the firm which increased the price will lose the customers' market share. On the other hand, if a firm decreases its price of the commodity in the market, usually other rival firms do follow it and retain its own customer. Resultantly, the firm which decreased the price will not gain the customers' market share. Therefore, the firms will not gain anything either by increasing or decreasing their prices, rather they choose to continue the same price. This will lead to price rigidity in the oligopoly market. Hence firms in oligopoly will compete on non-price aspects.
6. ***Kink demand curve and Indeterminate solutions***: Because of the features of interdependency and price rigidity as explained here above, the demand curve of an oligopolistic

పరిమిత స్వామ్యం మార్కెట్ అటు సంపూర్ణ పోటీ మార్కెట్, ఇటు ఏకస్వామ్య మార్కెట్ వంటి రెండు విభిన్న మార్కెట్‌ల నుండి మధ్యస్తంగా ఉంటుంది. అయితే ఇది ఏకస్వామ్య పోటీ మార్కెట్ కి దగ్గరగా ఉన్నప్పటికీ, అనేక అంశాలలో విభిన్నంగా ఉంటుంది. ఇద్దరు అమ్మకందారులు మాత్రమే ఉండే ద్విస్వామ్య మార్కెట్ అనేది ఒక రకమైన చిన్న పరిమిత స్వామ్య మార్కెట్టే. పరిమిత స్వామ్య మార్కెట్ మిగతా వాటితో పోలిస్తే మరింత వాస్తవిక మార్కెట్.

4.5.3 పరిమిత స్వామ్య మార్కెట్ యొక్క లక్షణాలు

పరిమిత స్వామ్య మార్కెట్ ఇతర మార్కెట్ రకాల్లో లేని ప్రత్యేక లక్షణాలను కలిగి ఉంది.

1. **కొద్దిమంది అమ్మకందారులు:** పరిమిత స్వామ్య మార్కెట్ కొంతమంది మాత్రమే అమ్మకందారులు, అనేక మంది కొనుగోలుదారులతో పనిచేస్తుంది. ఈ మార్కెట్‌లో అమ్మకందారుల గురించి నిర్దిష్ట ఆదర్శ సంఖ్య లేదు. ఇది ఇద్దరు కంటే ఎక్కువ మంది కావచ్చు, కానీ మరీ ఎక్కువ మంది కాదు.

2. **పరస్పరం ఆధారపడటం:** పరిమిత స్వామ్య మార్కెట్ యొక్క విశిష్ట లక్షణం అమ్మకం సంస్థలు నిర్ణయాలు తీసుకోవడంలో పరస్పరం ఆధారపడటం. ఈ మార్కెట్‌లోని ఒక సంస్థ తమ ఉత్పత్తి యొక్క మార్కెట్ డిమాండ్ మాత్రమే కాకుండా, పరిశ్రమలోని ప్రత్యర్థి సంస్థల ప్రతిచర్యలను కూడా పరిగణించాలి.

3. **ప్రకటన మరియు అమ్మక వ్యయం యొక్క ప్రాముఖ్యత:** పరిమిత స్వామ్య మార్కెట్లో సంస్థలు పరస్పర ఆధారపడి ఉండటంవల్ల, ప్రతి సంస్థ అవతలి వైపు సంస్థ నుండి కొత్త కస్టమర్లను ఆకర్షించాల్సి ఉంటుంది. కావున సంస్థలు తమ కస్టమర్ బేస్ మరియు మార్కెట్ వాటాను పెంచడానికి ప్రకటనలు, అమ్మకాల ప్రమోషన్ల కోసం ఖర్చు చేయాల్సి ఉంటుంది.

4. **సమూహ ప్రవర్తన:** పరిమిత స్వామ్య మార్కెట్‌లో కొన్ని సంస్థలు మాత్రమే పని చేస్తుంటాయి కాబట్టి, అనారోగ్యకరమైన పోటీని నివారించడానికి, వారి నిర్ణయం తీసుకోవడంలో ఇతర సంస్థలతో కలిసి పనిచేయడానికి లేదా సమూహ ప్రవర్తనకు అవకాశం ఉంది.

5. **ధర దృఢత్వం మరియు ధరేతర పోటీ:** ప్రత్యర్థి సంస్థలు నుండి ప్రతీకారచర్య ఉంటుందనే భయంతో, పరిమిత స్వామ్య మార్కెట్‌లోని సంస్థలు తమ సొంత ధరలకు కట్టుబడి, ధరను మార్చకుండా దృఢత్వంగా ఉంచవచ్చు. సాధారణంగా, ఒక సంస్థ, మార్కెట్లో దాని ఉత్పత్తి ధరను పెంచినట్లయితే, ఇతర సంస్థలు దానిని అనుసరించవు

firm will have a kink which makes it not possible to have a clear marginal revenue curve. Kink demand curve is over simplification of psychologically imagined demand curve. There will be discontinuity in the marginal curve of oligopolistic firms. This will cause indeterminate solutions in the oligopoly market.

7. ***Non-profit motives of Firm:*** The empirical survey established that firms in the oligopoly market may have many other motives than profit maximization such as sales maximization, revenue maximization, growth maximization, risk minimization etc.

4.5.4 Types of Oligopoly Models

There is no single generalized model in oligopoly to explain price and output determination. This may be because of the peculiar features of the oligopoly market like price rigidity, non-price competition, indeterminate solutions, non-profit maximization motives and others. Hence there are many versions of oligopoly model types that are developed over a period of time. The Table 4.5.1 shows different types of oligopoly models as collusive and non-collusive models including special case of kinked demand model.

Do you know? *When the firms in oligopoly market produce homogeneous products it is called pure oligopoly and when the products are differentiated it is called as differentiated oligopoly.*



Table 4.5.1: Types of Oligopoly models

కావున ఆ సంస్థ కొత్త కస్టమర్లను ఆకర్షించదు, అందువల్ల ఆ సంస్థ మార్కెట్‌ను కోల్పోతుంది. మరొక విధంగా, ఒక సంస్థ మార్కెట్లో దాని ధరను తగ్గిస్తే, ఇతర సంస్థలు దానిని అనుసరించి, వాటి ధరలను కూడా తగ్గించి వాటి కస్టమర్లను నిలుపుకుంటాయి. ఫలితంగా ఆ సంస్థ మార్కెట్‌లో ఏమీ ప్రయోజనం పొందదు. అందువల్ల, పరిమిత స్వామ్యం మార్కెట్లో, సంస్థలు పెంచడం లేదా తగ్గించడం ద్వారా ఏమీ ప్రయోజనం పొందలేవు. కాబట్టి వారు ప్రస్తుతమున్న ధరనే కొనసాగించాలని కోరుకుంటాయి. ఇది పరిమిత స్వామ్య మార్కెట్‌లో ధర దృఢత్వానికి దారితీస్తుంది. ఇక్కడ సంస్థలు ధరేతర అంశాలపై పోటీపడతాయి.

6. **కింక్ డిమాండ్ రేఖ మరియు అనిశ్చితత్వం:** పైన వివరించిన విధంగా పరస్పరం ఆధారపడటం మరియు ధర దృఢత్వం కారణంగా, పరిమిత స్వామ్యంలో సంస్థ యొక్క డిమాండ్ రేఖ కింక్ లేదా వంకర కలిగి ఉంటుంది. దీని వల్ల ఉపాంత రాబడి రేఖలో గాప్ లేదా అంతరాయం కలిగి ఉంటుంది. దీనివల్ల పరిమిత స్వామ్యంలో అనిశ్చితి ఉంటుంది.

7. **సంస్థలకు లాభాపేక్షం కానీ విభిన్న లక్ష్యాలు:** కొన్ని సర్వేల ప్రకారం, పరిమిత స్వామ్య సంస్థలకు, ఇతర మార్కెట్ సంస్థల వలే లాభాపేక్ష గాకుండా, ఇతర లక్ష్యాలు ఉంటాయి. అవి అమ్మకాల గరిష్టీకరణ, రాబడి గరిష్టీకరణ, వృద్ధి గరిష్టీకరణ, రిస్క్ కనిష్టీకరణ మొదలైనవి.

4.5.4 పరిమిత స్వామ్య మోడల్స్ రకాలు

పరిమిత స్వామ్య మార్కెట్లో, వస్తుసేవల ధర, పరిమాణ నిర్ణయాన్ని వివరించడానికి ఒక ఆమోదయోగ్యమైన ఏకైక మోడల్ లేదు. పరిమిత స్వామ్య మార్కెట్ యొక్క విలక్షణ లక్షణాలైన ధర దృఢత్వం, ధరేతర పోటీ, అనిశ్చిత, లాభాపేక్షేతర ఉద్దేశ్యాలు వంటివి దీనికి కారణం కావచ్చు. అందువల్ల పరిమిత స్వామ్య మార్కెట్లో అనేక రకాల మోడల్ లు అభివృద్ధి చేయబడ్డాయి. పటం 4.5.1లో వివిధ రకాలైన పరిమిత స్వామ్య మోడల్స్ చూపబడ్డాయి. అవి పరస్పర ఆధారపడే సంస్థలు (కొల్యూసివ్) మరియు పోటీపడే సంస్థలు (నాన్-కొల్యూసివ్) మోడల్స్. కింక్ డిమాండ్ మోడల్ కూడా చూపబడింది.

4.5.5 కొల్యూసివ్ పరిమిత స్వామ్యం

సంస్థలు తమ నిర్ణయాలు తీసుకోవడంలో పరస్పరం ఆధారపడటమే కొల్యూసివ్ పరిమిత స్వామ్యం. ఇక్కడ సంస్థలు పోటీ పడవు మరియు సమూహ ప్రవర్తన

4.5.5 Collusive Oligopoly

Collusive oligopoly exists where firms operate interdependently in their decision makings. Firms do not compete here and there can be group behavior. There are incentives for oligopolistic firms to form collusion. Collusion among firms leads to avoid price wars and cut-throat competition, checks the entry of new firms into the market and thereby reduces the uncertainty in the market regarding the firms' decisions.

Fritz Machluph has suggested three kinds of collusive oligopoly such as perfect collusion where the firms act for maximization of joint profits, imperfect collusion where firms do not have any explicit agreement but have a tacit understanding, and interdependent action firms. On the other hand, collusive oligopoly is classified broadly into two categories such as cartel and price leadership.

1. **Cartel :** Cartel means direct agreement among competing firms in the oligopoly market for their mutual interdependence. Generally since cartelization is officially banned in many countries, the agreement between the firms will be tacit or secret. The cartel can produce either homogeneous or differentiated products. Here, firms appoint a central agency to whom they delegate the authority regarding decision making related to price, output, profit, market share etc. W. Fellner said that the cartel can be divided into two types one is for maximization of joint profits and other is for sharing of the market. Best example for cartel oligopoly is OPEC (Organization of Petroleum Exporting Countries).

a. ***Joint profit maximization cartels:*** The aim of the firms to form a cartel is the maximisation of joint profits. The central agency will decide the price and output of the market as a whole and individual firms have to adhere to those decisions. The price is common for all the firms and the output is allotted to each firm as per their minimum marginal cost. The cartel will maximize its profits by fixing industry's output at a level where marginal revenue is equal to marginal cost (MR=MC) of the cartel.

b. ***Market sharing cartels:*** In this model, the aim of firms to form the cartel is to share the market and maximize individual profits. Here at uniform price, the member firms are free to

ఉండవచ్చు. పరిమిత స్వామ్య సంస్థలు కొల్యూసివ్ అయ్యేందుకు ప్రోత్సాహకాలు ఉన్నాయి. కొల్యూసివ్ లేదా పరస్పర ఆధారం అనేది, సంస్థల మధ్య కుట్రతో కూడిన ధరల యుద్ధాలను, తీవ్ర పోటీని నివారిస్తుంది, మార్కెట్లోకి కొత్త సంస్థల ప్రవేశాన్ని తగ్గిస్తుంది. తద్వారా సంస్థల నిర్ణయాలకు సంబంధించి మార్కెట్లో అనిశ్చితిని తగ్గిస్తుంది.

ఫ్రిట్జ్ మాక్లఫ్ అనే ఆర్థికవేత్త మూడు రకాల కొల్యూసివ్ పరిమిత స్వామ్యంలను సూచించాడు. ఉమ్మడి లాభాల గరిష్టీకరణ కోసం పనిచేసే పరిపూర్ణ కొల్యూసివ్ సంస్థలు, సంస్థల మధ్య స్పష్టమైన ఒప్పందం లేకుండా అంతర్గత అవగాహనతో పనిచేసే అసంపూర్ణమైన కొల్యూసివ్ సంస్థలు, స్వతంత్రంగా పనిచేసే కొల్యూసివ్ సంస్థలు. కొల్యూసివ్ పరిమిత స్వామ్య మార్కెట్ను కార్టెల్స్, ధర నాయకత్వం వంటి రెండు వర్గాలుగా వర్గీకరించవచ్చు.

1. కార్టెల్

కార్టెల్ అంటే పరిమిత స్వామ్య మార్కెట్లోని పోటీ సంస్థలు పరస్పరం ఆధారపడి పనిచేయటం కోసం వాటి మధ్య ప్రత్యక్ష ఒప్పందం ఏర్పరుచుకోవడం. సాధారణంగా కార్టలైజేషన్ అనేక దేశాలలో అధికారికంగా నిషేధించబడినందున, ఒప్పందం సంస్థల మధ్య అంతర్గతంగా లేదా రహస్యంగా ఉంటుంది. కార్టెల్ సజాతీయమైన లేదా విభిన్నమైన వస్తుసేవలను ఉత్పత్తి చేయగలదు.ఇక్కడ, కార్టెల్ సంస్థలు ఇక్కడ సంస్థలు ఒక కేంద్ర ఏజెన్సీని నియమించి, ధర, పరిమాణం, లాభం, మార్కెట్ వాటా మొదలైన వాటికి సంబంధించిన తమ నిర్ణయ అధికారాన్ని దానికి అప్పగిస్తాయి. కార్టెల్ పరిమిత స్వామ్యంకు ఉత్తమ ఉదాహరణ OPEC (పెట్రోలియం ఎగుమతి చేసే దేశాల సంస్థ). W.ఫెల్నర్ చెప్పిన ప్రకారం కార్టెల్లు రెండు రకాలు.అవి లాభాలను ఉమ్మడిగా గరిష్టం చేసుకొనేవి మరియు మార్కెట్ను పంచుకొనేని. వీటిని కిందివిధంగా చర్చిస్తాము.

a. ఉమ్మడి లాభాల గరిష్టీకరణ కార్టెల్: సంస్థలు కార్టెల్ని ఏర్పాటు చేయటానికి లక్ష్యం ఉమ్మడి లాభాల గరిష్టీకరణ. ఇక్కడ కేంద్ర ఏజెన్సీ మొత్తం మార్కెట్ కు సంబంధించిన ఉత్పత్తి ధర, పరిమాణాలను నిర్ణయిస్తుంది మరియు వ్యక్తిగత సంస్థలు ఆ నిర్ణయాలకు కట్టుబడి ఉంటాయి. ఉత్పత్తి ధర అనేది అన్ని సంస్థలకు సమానంగా ఉంటుంది. ఉత్పత్తి పరిమాణం మాత్రం ప్రతి సంస్థకు వారి కనీస ఉపాంత వ్యయం ప్రకారం కేటాయించబడుతుంది. కార్టెల్, తన లాభాలను గరిష్టం చేసుకోవడానికి, పరిశ్రమ ఉత్పత్తిని ఎక్కడయితే ఉపాంత రాబడి ఉపాంత వ్యయంకు (MR=MC) సమానంగా ఉంటుందో అక్కడ ఫిక్స్ చేస్తుంది.

produce and sell the amount of output which will maximize their individual profits. The market can be shared on the basis of either non-price competition or output quota decided collectively according to firms' bargaining strength.

Practically, there are some problems in the working of cartels in the oligopoly market. Since firms differ in their objective and costs, it is very difficult to organise all the producers of a commodity and reach agreement among them regarding output and price. Monopoly profits would attract the other firms into the industry and disturb the cartel. There may be strong incentives for the firms to remain outside of the cartel or cheat the cartel by deviating from the agreements. Despite these problems, cartels work in the oligopoly market with tacit understanding among the firms in order to reap the benefits of non-competition.

The Case of OPEC

OPEC (Organization of the Petroleum Exporting Countries) is a multinational organization that was established to coordinate the petroleum policies of its members and to provide member states with technical and economic aid. OPEC was established in 1961, its headquarter is located in Vienna and currently it has 13 member countries. OPEC's objective is to coordinate and unify petroleum policies among member countries, in order to secure fair and stable prices for petroleum producers; an efficient, economic and regular supply of petroleum to consuming nations; and a fair return on capital to those investing in the industry. OPEC accounted for an estimated 44 per cent of global oil production and 81.5 per cent of the world's "proven" oil reserves, giving OPEC a major influence on global oil prices. Economists often cite OPEC as a textbook example of a cartel that cooperates to reduce market competition, but it is protected by the doctrine of state immunity under international law. Saudi Arabia, which has the second largest reserves has traditionally played a dominant role in determining overall production and prices of petroleum at OPEC.

Source: Wikipedia

b. మార్కెట్ షేరింగ్ కార్టెల్: సంస్థలు కార్టెల్‌ని ఏర్పాటు చేయడంలో లక్ష్యం మార్కెట్‌ను పంచుకోవడం మరియు వ్యక్తిగత లాభాలను పెంచడం. ఇక్కడ ఒకే రకమైన ధర వద్ద, సభ్య సంస్థలు తమ వ్యక్తిగత లాభాలను పెంచే పరిమాణాన్ని ఉత్పత్తి చేయడానికి మరియు అమ్ముకోవడానికి స్వేచ్ఛ ఉంటుంది. సంస్థలు మార్కెట్‌ని పంచుకోవడంలో ధరేతర పోటీ లేదా సంస్థల బేరసారాల బలం ప్రకారం సమిష్టిగా నిర్ణయించిన పరిమాణ కోటా ఆధారంగా పంచుకోవచ్చు.

పరిమిత స్వామ్య మార్కెట్ పనిచేయడంలో కొన్ని సమస్యలు ఉన్నాయి. సంస్థలు తమ లక్ష్యం, వ్యయాలలో విభేదిస్తాయి కాబట్టి, ఒక వస్తువు యొక్క ఉత్పత్తిదారులు అందరినీ సమకూర్చి, ధర, పరిమాణ విషయంలో ఒప్పందానికి చేరుకొని అమలుపరచడం ఆచరణాత్మకంగా చాలా కష్టం. ఏకస్వామ్య లాభాలు ఇతర సంస్థలను పరిశ్రమలోకి ఆకర్షించి కార్టెల్‌కు భంగం కలిగిస్తాయి. సంస్థలు కార్టెల్ వెలుపల ఉండటానికి లేదా ఒప్పందాల నుండి వైదొలగి కార్టెల్‌ని మోసం చేయడానికి బలమైన ప్రోత్సాహకాలు ఉండవచ్చు. ఈ సమస్యలు ఉన్నప్పటికీ, పోటీ లేని ప్రయోజనాలను పొందడం కోసం సంస్థల మధ్య రహస్య అవగాహనతో కార్టెల్‌లు పరిమిత స్వామ్యం మార్కెట్‌లో పనిచేస్తాయి.

2. ధర నాయకత్వం

ధర నాయకత్వం (PL) అనేది కొల్యూసివ్ పరిమిత స్వామ్య మార్కెట్ యొక్క మరొక రూపం. దీనిని మొదట జర్మన్ ఎకనామిస్ట్ ప్రొఫెసర్ ఆర్థర్ బర్న్స్ వివరించారు. ఇక్కడ, ఒక సంస్థ నాయకుడిగా ధరను నిర్ణయిస్తుంది మరియు ఇతర సంస్థలు దానిని అనుసరిస్తాయి. PL సంస్థ తక్కువ ధర లేదా పెద్ద మార్కెట్ వాటా లేదా పాత మరియు అనుభవం వంటి వివిధ రకాల ప్రయోజనాలను కలిగి ఉండవచ్చు. అనుచర సంస్థలు మార్కెట్ లో పోటీ మరియు అనిశ్చితిని నివారించడానికి నాయక సంస్థ నిర్ణయించిన ధరను అనుసరిస్తారు. అనేక దేశాలలో సంస్థల మధ్య బహిరంగ కొల్యూసివ్ ఒప్పందాలు స్వేచ్ఛా పోటీకి వ్యతిరేకం కాబట్టి అవి చట్ట విరుద్ధం. కనుక ధర నాయకత్వం అనేది రహస్య లేదా అనధికారిక ఒప్పందాలతో అమలు జరుగుతుంది. ధర నాయకత్వం అనేది కార్టెల్ కంటే చాలా విస్తృతమైనది, ఎందుకంటే ఇది సభ్యులకు వారి ఉత్పత్తి మరియు అమ్మకాలకు సంబంధించిన స్వేచ్ఛను కల్పిస్తుంది. W. ఫెల్నర్ వివరించినట్లుగా, సాంప్రదాయ ధర నాయకత్వ సంస్థ, దాని ధరలను ఉపాంత నియమాలపై, అంటే ఉపాంత వ్యయం ఉపాంత ఆదాయానికి సమానం (MC = MR)గా నిర్ణయించడం ద్వారా లాభాలను గరిష్ఠం చేసుకుంటుంది.

2. Price Leadership

Price leadership (PL) is another form of collusive oligopoly market. This concept was first developed by German Economist Prof. Arthur Burns. Here, one firm sets the price as the leader and other firms follow it. The PL firm may be having different kinds of advantages like low-cost or large market share or old and experienced. The followers would like to follow the price set by the leader to avoid competition and uncertainty. PL may be practiced with tacit or informal agreements since open collusive agreements are illegal in many countries as they are anti-competition. PL is more widespread than cartel because it allows the members freedom regarding their production and selling. As explained by W. Fellner, the traditional PL maximises its profits by setting its price on marginal rules i.e. marginal cost is equal to marginal revenue (MC=MR). Other firms are price-takers who are not maximising their profits but adopt the price set by the leader. There are different types of PLs as mentioned below.

a. ***Price leadership by a low-cost firm:*** The firm with relatively low-cost of production than other firms sets the price which will be followed by other firms. Here the price set by the low-cost firm shall be such that it must yield some profits to the followers which are relatively high-cost firms. **Example:** Maruti-Suzuki India Limited Company can be considered as a low-cost PL in the car industry in India.

b. ***Price leadership by dominant firm:*** The large dominant firm that has a bigger share in the total market, sets the price and all other small firms follow it. The dominant firm estimates its own demand and fixes the price which maximises its own profit. The other small firms, having no individual effect on price and product in the market, will follow the price set by the dominant firm and adjust their output accordingly. **Example:** Microsoft Corporation in the software industry.

c. ***Barometric price leadership:*** The firm which is old, experienced and respected in the industry sets the price and other firms follow it. The price set by this kind of firm will be barometric to others in the industry as it can well assess the

ఇతర సంస్థలు తమ లాభాలను పెంచుకోవటంన కాకుండా నాయక సంస్థ నిర్ణయించిన ధరను పాటిస్తాయి. దిగువ పేర్కొన్న విధంగా వివిధ రకాల PLలు ఉన్నాయి.

a. **కనిష్ట వ్యయ సంస్థ ధర నాయకత్వం:** ఇతర సంస్థల కంటే తక్కువ ఉత్పత్తి వ్యయం కలిగిన సంస్థ ధరను నిర్దేశిస్తుంది. తరువాత ఇతర సంస్థలు దీనిని అనుసరిస్తాయి. ఇక్కడ తక్కువ ఉత్పత్తి వ్యయం కలిగిన సంస్థ నిర్ణయించిన ధర అనేది తప్పనిసరిగా అధిక ఉత్పత్తి వ్యయం ఉన్న సంస్థలు పాటించాలంటే ఆ ధర వాటికి కొంతైనా లాభాలను అందించే విధంగా ఉండాలి. **ఉదాహరణ:** భారతదేశ కార్ల పరిశ్రమలో మారుతి-సుజుకి ఇండియా లిమిటెడ్ కంపెనీ ని ధర నాయకత్వ సంస్థ గా చెప్పవచ్చు.

b. **ఆధిపత్య సంస్థ ధర నాయకత్వం:** మొత్తం మార్కెట్‌లో, పెద్ద వాటాను కలిగి ఉన్న పెద్ద ఆధిపత్య సంస్థ ధరను నిర్దేశిస్తుంది మరియు అన్ని ఇతర చిన్న సంస్థలు దానిని అనుసరిస్తాయి. ఆధిపత్య సంస్థ దాని స్వంత లాభాన్ని పెంచుకొనటానికి స్వంత డిమాండ్ అంచనా వేసి, ధరను నిర్ణయిస్తుంది. మార్కెట్ లో ధర, ఉత్పత్తిపై వ్యక్తిగత ప్రభావం లేని ఇతర చిన్న సంస్థలు, ఆధిపత్య సంస్థ నిర్ణయించిన ధరను అనుసరిస్తాయి, తదనుగుణంగా వాటి ఉత్పత్తిని సర్దుబాటు చేసుకుంటాయి. **ఉదాహరణ:** సాఫ్ట్‌వేర్ పరిశ్రమలో మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్.

c. **బారోమెట్రిక్ ధర నాయకత్వం:** పరిశ్రమలో అనుభవం, గౌరవనీయమైన సంస్థ ధరను నిర్దేశిస్తుంది ఇతర సంస్థలు దానిని అనుసరిస్తాయి. ఈ రకమైన సంస్థ నిర్ణయించిన ధర పరిశ్రమలోని ఇతరులకు బారోమెట్రిక్ అవుతుంది, ఎందుకంటే ఇది మార్కెట్ పరిస్థితిని బాగా అంచనా వేసి, అన్ని ఇతర సంస్థల ప్రయోజనాలను కాపాడుతుంది. **ఉదాహరణ:** FMCG వస్తువుల రంగంలో హిందూస్తాన్ లీవర్ లిమిటెడ్ మరియు సహజ వాయువు రంగంలో ONGC.

d. **దూకుడు ధర నాయకత్వం:** చాలా పెద్ద, ఆధిపత్య సంస్థ దూకుడు విధానాలను అనుసరించడం ద్వారా దాని నాయకత్వాన్ని స్థాపిస్తుంది, పరిశ్రమలోని ఇతర సంస్థలను దాని ధరను అనుసరించమని బలవంతం చేస్తుంది. **ఉదాహరణ:** టెలికాం పరిశ్రమలో రిలయన్స్ జియో.

4.5.6 నాన్-కొల్యూసివ్ పరిమిత స్వామ్య మార్కెట్

పరిమితస్వామ్య మార్కెట్లో సంస్థలు ఒక దానితో మరొకటి పరస్పరం ఆధారపడకుండా చర్య, ప్రతిచర్యల ద్వారా ధర, వస్తు వైవిధ్యం వంటి వివిధ అంశాలపై పరస్పరం పోటీ పడుతున్నప్పుడు దానిని నాన్-కొల్యూసివ్ పరిమితస్వామ్య మార్కెట్ అని

market situation and protects the interest of all other firms. Example: Hindustan Unilever Limited Company in the FMCG sector and ONGC the natural gas sector.

d. ***Aggressive price leadership:*** Very large and dominant firm establishes its leadership by following aggressive policies and compels other firms in the industry to follow its price. **Example:** Reliance Jio in the telecom industry.

4.5.6 Non-collusive Oligopoly

Oligopoly market is said to be non-collusive when the firms compete with each other on the different aspects like price, product differentiation etc., either through reactionary or non-reactionary acts and by recognizing interdependence or not. The important non-collusive oligopoly models could be Cournot model, Edgeworth model, Chamberlin model, Stackelberg model, Game theory - prisoners' dilemma and Kink-demand curve model. We briefly discuss these all as under.

1. ***Cournot Model:*** This is a very old and first model of oligopoly, developed by French Economist Augustin Cournot in 1838 as a competition between two firms regarding output. It is called the duopoly model as there are only two firms in the market. Here, it was assumed that firms produce the homogeneous product called mineral water at zero cost. There is only demand side analysis in this model where firms face downward slope linear demand curve which means negative relationship between price and quantity demand. Firms compete with each other in the market mainly by changing the output. Firms act independently of each other as they will not take into account the reactions of rival firms. Hence firms do not recognize interdependence. While acting, each firm thinks that the other firm keeps its output constant. But firms respond only after other's actions.

   At the end of the competition, by adjusting and readjusting the output, the stable equilibrium is reached in the market when output is produced at $2/3^{rd}$ of maximum possible output of industry (perfect competition output) and each firm would

చెప్పవచ్చు. ముఖ్యమైన నాన్-కొల్యూసివ్ పరిమితస్వామ్య మార్కెట్ మోడల్స్-కోర్నాట్ మోడల్, ఎడ్జ్‌వర్త్ మోడల్, చాంబర్లిన్ మోడల్, స్టాకెల్‌బర్గ్ మోడల్, గేమ్ థియరీ - ఖైదీల సంధిగ్ధత మరియు కింక్-డిమాండ్ వక్రరేఖ మోడల్. వీటన్నింటినీ మనం దిగువన క్లుప్తంగా చర్చిస్తాము.

1. **కోర్నాట్ మోడల్:** ఇది చాలా పాత, మొట్ట మొదటి పరిమితస్వామ్య మోడల్. దీనిని 1838లో ఫ్రెంచ్ ఎకనామిస్ట్ అగస్టిన్ కోర్నాట్ అభివృద్ధి చేశారు. ఇది వస్తువు పరిమాణంకు సంబంధించి రెండు సంస్థల మధ్య పోటీగా అభివృద్ధి చేయబడింది. మార్కెట్లో కేవలం రెండు సంస్థలు మాత్రమే ఉన్నందున దీనిని ద్విస్వామ్య మోడల్ కూడా అంటారు. ఇక్కడ, సంస్థలు సజాతీయ వస్తువైన మినరల్ వాటర్‌ను, శూన్య వ్యయంతో ఉత్పత్తి చేస్తాయి. ఈ మోడల్‌లో డిమాండ్ వైపు విశ్లేషణ మాత్రమే ఉంది. ఇక్కడ సంస్థలు కిందికి వాలే డిమాండ్ వక్ర రేఖను ఎదుర్కొంటాయి అనగా ధర, పరిమాణం మధ్య రుణాత్మక సంబంధం. కంపెనీలు ప్రధానంగా వస్తు పరిమాణంను మార్చడం ద్వారా మార్కెట్‌లో పోటీ పడుతున్నాయి. ప్రత్యర్థి సంస్థ ప్రతి చర్యలను పరిగణనలోకి తీసుకోనందున సంస్థలు ఒకదానికొకటి స్వతంత్రంగా పనిచేస్తాయి. అందువల్ల సంస్థలు పరస్పర ఆధారితను గుర్తించవు. పని చేస్తున్నప్పుడు, ప్రతి సంస్థ, దాని పోటీ సంస్థ తన ఉత్పత్తిని స్థిరంగా ఉంచుతుందని భావిస్తుంది. కానీ ఇతరుల చర్య తర్వాత మాత్రమే సంస్థలు స్పందిస్తాయి.

   పోటీ ముగింపులో, వస్తు పరిమాణంను సర్దుబాటు చేయడం ద్వారా, పరిశ్రమలో తయారు చేయడానికి సాధ్యపడే మొత్తం గరిష్ట ఉత్పత్తి పరిమాణంలో 2/3 వ వంతు ఉత్పత్తి చేసినప్పుడు మార్కెట్‌లో స్థిరమైన సమతౌల్యం చేరుకుంటుంది (సంపూర్ణ పోటీ పరిమాణం) మరియు ప్రతి సంస్థ మొత్తం పరిశ్రమ ఉత్పత్తిలో సగం తయారు చేస్తుంది లేదా పరిశ్రమ చెయ్యడానికి సాధ్యమైన గరిష్ట ఉత్పత్తిలో 1/3 వ వంతు తయారు చేస్తుంది. అత్యంత లాభదాయకమైన ధరలో 2/3 వ వంతు వద్ద ధర స్థిరంగా ఉంటుంది (ఏకస్వామ్య ధర).

   ఈ మోడల్ ప్రధానంగా శూన్య ఉత్పత్తి వ్యయం, ప్రత్యర్థి సంస్థ ప్రతిచర్యను విస్మరించడం అనే ప్రమేయాలపై విమర్శించబడింది. ఒక సంస్థ తన ఉత్పత్తి పరిమాణంను మార్చేటప్పుడు, ఇతర సంస్థ ప్రతిచర్యను పరిగణనలోకి తీసుకోక, గత అనుభవం నుండి నేర్చుకోవు అనే భావన వాస్తవికతకు దూరం. ఈ నమూనాలో వస్తు ధరలలో మార్పుల గురించి విశ్లేషణ పూర్తిగా విస్మరించబడింది. అయినప్పటికీ, పరిమితస్వామ్య మార్కెట్‌లోని సంస్థల ప్రతిచర్య ప్రవర్తనను వివరించడంలో కోర్నాట్ మోడల్ పురాతన, ముఖ్యమైన రిఫరెన్స్ మోడల్.

be producing half of total output produced or $1/3^{rd}$ of maximum possible output of industry. The price is stable at $2/3^{rd}$ of the most profitable price (monopoly price).

This model is criticized mainly on assumptions of zero production cost and ignorance of rival firm's reaction. The assumption that firms do not learn from the past experience regarding taking other firm's reactions into consideration while changing the output is far from reality. The analysis about changes in prices is completely ignored in this model. Despite all of this, the Cournot model is the oldest and important reference model in explaining the reactionary behavior of firms in the oligopoly market.

2. ***Edgeworth Model :*** F.Y Edgeworth developed this model as a solution to the problem of price adjustment in Cournot model. Hence it is called the 'Edgeworth solution'. Edgeworth was not satisfied with Cournot's solution to the duopoly problem. He criticised Cournot's assumption that each firm and its rival will not adjust the price at all, but they only adjust output. Edgworth provides a solution to this unrealistic Cournot's assumption by presuming that firms in duopoly firms change their price too during the adjustments. Consequently, the Edgeworth duopoly solution is one of perpetual disequilibrium, the price in duopoly constantly varying from competitive to the monopolistic level.

3. ***Stackleberg Model:*** H. von Stackleberg developed this model as an extension of Cournot model with assumption that firms in duopoly recognise their mutual interdependence. This recognition allows the sophisticated duopolist to determine the reaction curve of its rival and incorporate it in its own profit function, thereby maximizing its profit like a monopolist. If only one firm in a duopoly is sophisticated in its actions, such a firm will be the leader and another firm would be a follower. Then there will be stable equilibrium. Oppositely, if both the firms in the duopoly are sophisticated, then both firms wish to be leaders and compete with each other. As a result the market situation becomes unstable which is known as Stackleberg's disequilibrium. There will be price war until

2. **ఎడ్జ్‌వర్త్ మోడల్:** F.Y ఎడ్జ్‌వర్త్ ఈ మోడల్‌ను కోర్నాట్ మోడల్‌లో ధర సర్దుబాటు సమస్యకు పరిష్కారంగా అభివృద్ధి చేశారు. అందువల్ల దీనిని 'ఎడ్జ్‌వర్త్ పరిష్కారం' అని పిలుస్తారు. ద్విస్వామ్య మార్కెట్ సమస్యకు కోర్నాట్ చూపిన పరిష్కారంతో ఎడ్జ్‌వర్త్ సంతృప్తి చెందలేదు. ప్రతి సంస్థ, తన ప్రత్యర్థి సంస్థ పరిమాణంను మాత్రమే సర్దుబాటు చేసి, ధరను అస్సలు సర్దుబాటు చేయదు అనే కోర్నాట్ భావనను అతను విమర్శించాడు. ఎడ్జ్‌వర్త్ ప్రకారం, సంస్థలు సర్దుబాట్ల సమయంలో పరిమాణంతో పాటు తమ ధరను కూడా మార్చుకుంటాయి. పర్యవసానంగా, సంస్థలు నిరంతర అసమతౌల్యంతో చివరికి ఏకస్వామ్య పోటీ మార్కెట్ ధర వద్ద ముగుస్తుంది.

3. **స్టాకిల్‌బర్గ్ మోడల్:** హెచ్.వాన్ స్టాకిల్‌బర్గ్ ఈ మోడల్‌ను కోర్నాట్ మోడల్‌కి కొనసాగింపుగా అభివృద్ధి చేశారు. ఇక్కడ ద్విస్వామ్య సంస్థలు తమ పరస్పర ఆధారంను గుర్తిస్తాయి. ప్రతిచర్య విధానాల ద్వారా లాభాలను గరిష్టం చేసుకునే ప్రయత్నం చేస్తాయి. తద్వారా ఏకస్వామ్యంలో వలే సంస్థలు తమ లాభాన్ని పెంచుకుంటాయి. ద్విస్వామ్యంలోఒక సంస్థ మాత్రమే తన చర్యలలో అధునాతనంగా ఉంటే, అటువంటి సంస్థ నాయకుడిగా ఉంటుంది, ఇతర సంస్థ దాని అనుచరుడిగా ఉంటుంది. అప్పుడు స్థిరమైన సమతౌల్యం ఉంటుంది. దీనికి విరుద్ధంగా, ద్విస్వామ్యంలో ఉన్న రెండు సంస్థలు అధునాతనమైనవి అయితే, రెండు సంస్థలు నాయకులుగా ఉండి ఒకరికొకరు పోటీ పడతాయి. ఫలితంగా మార్కెట్ పరిస్థితి అస్థిరంగా మారుతుంది, దీనిని 'స్టాకిల్‌బర్గ్ అసమతుల్యత' అని అంటారు. సంస్థలో ఒకరు లొంగిపోయే వరకు ధరల యుద్ధం ఉంటుంది. చివరికి ఒక సంస్థ ఆధిపత్యంతో కొల్యూసివ్ మార్కెట్ ఏర్పడుతుంది.

4. **చాంబర్లిన్ మోడల్:** E.H. చాంబర్లిన్, కోర్నాట్, ఎడ్జ్‌వర్త్‌ల క్లాసికల్ మోడల్స్ కన్నా కొంత మెరుగైన మార్కెట్ మోడల్ ప్రతిపాదించాడు. కోర్నాట్, ఎడ్జ్‌వర్త్‌లు సంస్థలు పరస్పరం ఆధారపడడాన్ని గుర్తించలేదు. కనుక స్థిరమైన సమతౌల్యాన్ని సాధించలేరు. కానీ చాంబర్లిన్ ప్రకారం ద్విస్వామ్య మార్కెట్ సంస్థలు తమ పరస్పర ఆధారితతను గుర్తించి, తదనుగుణంగా నిర్ణయాలు చేస్తాయని భావించాడు, కావున స్థిరమైన సమతౌల్యం ఏర్పడుతుంది. ఇక్కడ సంస్థలో మొత్తం ఉత్పత్తి, ఏకస్వామ్య ఉత్పత్తి సమానంగా ఉంటుంది. తద్వారా ఏకస్వామ్య ధర వసూలు చేయబడుతుంది. అతని ప్రకారం, పరిమిత స్వామ్యంలో సంస్థలు, నాన్-కొల్యూసివ్ పద్ధతిలో పరస్పర ఆధారితం లేకున్నప్పటికీ ఉమ్మడిగా లాభాలను గరిష్టం చేసుకుని స్థిరమైన సమతౌల్యంను పొందుతాయి. అవి సమానమైన వ్యయాలతో ఏకస్వామ్య లాభాలను సమానంగా పంచుకుంటాయి.

one of the firms surrender and agrees to follow the dominant one or two firm collude to form collusion.

4. ***Chamberlin model:*** E.H. Chamberlin made improvements over classical models of Cournot and Edgeworth who did not recognise the interdependence and did not achieve stable equilibrium. But Chamberlin made the assumption that firms in duopoly do recognise their mutual interdependence and act accordingly. This would lead to stable equilibrium where firms jointly produce a monopoly level of output and thus charge a monopoly price. According to him, maximization of joint profits and stable equilibrium are achieved by oligopolist firms even though they act in a non-collusive manner. They also equally share monopoly profits at identical costs.

5. ***Game theory-Prisoners' dilemma:*** Game theory is a mathematical technique of analysing the behavior of rival firms in a competitive situation with regard to change in price, output, advertisement etc. Prisoners' dilemma is an important game model that explains how rival firms in the oligopoly market behave selfishly contrary to common interest and end in sub-optimal solutions. The following is the brief description of original prisoners' dilemma to understand the behaviour of firms facing uncertainty about their rival's action.

Two criminals A and B are arrested after together committing a big bank robbery. The evidence is not sufficient enough to make out the robbery charges unless one or both criminals confess. Each suspect is interrogated in isolation from his companion so that no communication is possible between them. The district attorney promises three options for them.

a. If one suspect confesses and another does not confess, no punishment for the suspect who confesses and a heavy sentence of 10 years imprisonment for the other party who does not confess.

b. If both suspects do not confess, both will go free without any imprisonment (zero).

5. **గేమ్ థియరీ – ఖైదీల సంధిగ్ధత:** గేమ్ థియరీ అనేది ధర, పరిమాణం, ప్రకటన మొదలైన వాటికి సంబంధించి పోటీల్లో ప్రత్యర్థి సంస్థల ప్రవర్తనను విశ్లేషించే గణిత సాంకేతికత. ఖైదీల సంధిగ్ధత అనేది పరిమిత స్వామ్య మార్కెట్‌లో సంస్థలు తమ అందరి ప్రయోజనాలకు విరుద్ధంగా, స్వార్థపూరితంగా ప్రవర్తించటం వల్ల ఏవిధంగా మార్కెట్లో తక్కువ స్థాయిలో ధర, పరిమాణం ల నిర్ణయం జరుగుతుందో వివరించే భావన. కింది ఉదాహరణలో, తమ ప్రత్యర్థి చర్య గురించి అనిశ్చితిని ఉన్నపుడు ఖైదీల ఎదుర్కొన్న సంధిగ్ధత ద్వారా, పరిమిత స్వామ్య మార్కెట్లో సంస్థలు ఎదుర్కొనే అనిశ్చితి ప్రవర్తనను అర్థం చేసుకోవచ్చు.

ఒక పెద్ద బ్యాంకు దోపిడీకి పాల్పడిన ఇద్దరు నేరస్థులు A మరియు Bలను అరెస్టు చేశారు. ఒకరు లేదా ఇద్దరు నేరస్థులు ఒప్పుకోకపోతే దోపిడీ ఆరోపణలను నిర్ధారించడానికి సాక్ష్యాలు సరిపోవు. ప్రతి అనుమానితుడు అతని సహచరుడి నుండి ఒంటరిగా విచారించబడతాడు, తద్వారా వారి మధ్య ఎలాంటి కమ్యూనికేషన్ సాధ్యం కాదు. నేరం ఒప్పుకున్న నిందితుడికి ఎటువంటి శిక్ష విధించబడదని మరియు ఇతర పక్షానికి 10 సంవత్సరాల జైలు శిక్ష విధించాలని జిల్లా న్యాయవాది హామీ ఇచ్చారు. ఇద్దరు అనుమానితులు నేరం ఒప్పుకోకపోతే, ఇద్దరూ స్వేచ్ఛగా వెళతారు. ఇద్దరూ ఒప్పుకుంటే, దోపిడీ నేరానికి చట్టం నిర్దేశించిన 5 సంవత్సరాల జైలు శిక్ష ఇద్దరూ పొందుతారు.

ప్రతి అనుమానితుడు నేరం ఒప్పుకోవడం లేదా ఒప్పుకోవపోవడం అను రెండు వ్యూహాలను కలిగి ఉన్నాడు. వారు అప్పుడు రెండు సంధిగ్ధతలను ఎదుర్కొంటారు. మొదటిది 'నేరం ఒప్పుకోవడం'–అప్పుడు మరొకరు ఒప్పుకోకపోతే స్వేచ్ఛగా వెళ్లడం లేదా 5 సంవత్సరాల శిక్ష పొందటం రెండవది 'నేరం ఒప్పుకోవక పోవడం' – అప్పుడు మరొకరు ఒప్పుకోకపోతే స్వేచ్ఛగా వెళ్లడం లేదా మరొకరు ఒప్పుకుంటే 10 సంవత్సరాల భారీ శిక్షను పొందటం. ఇద్దరు ఖైదీల పే ఆఫ్ మాట్రిక్స్ పట్టిక 4.5.1లో చూపబడింది. అనుమానితుల మధ్య కమ్యూనికేషన్ లేకపోవడం మరియు ఇతర ఖైదీ యొక్క విధేయత గురించి అనిశ్చితి కారణంగా, ప్రతి ఒక్కరూ మొదటి వ్యూహాన్ని అవలంబించడానికి ఇష్టపడతారు, తద్వారా ఇద్దరూ 5 సంవత్సరాల జైలు శిక్ష అనుభవిస్తారు. ఖైదీలిద్దరూ 'నేరం ఒప్పుకోవడం' అనే వ్యూహాన్ని అనుసరించడం ఖచ్చితంగా అధ్వాన్నమైన పరిస్థితి. 'ఇతరుల నుండి వరస్ట్ ఆశించడం' అనే నియమాన్ని సూచించే వ్యూహం వల్ల ఖైదీలు ఉండాల్సిన దానికంటే అధ్వాన్న స్థితిని పొందుతారు. కమ్యూనికేషన్‌లు సాధ్యమైతే లేదా గత అనుభవం నుండి

c. If both suspects confess, then both will get the sentence prescribed by the law for the crime of robbery that is 5 years of imprisonment.

Each suspect has two strategies open to himself to confess or not to confess. They are faced with the dilemma such as

i. 'to confess' - then go free if the other one does not confess or get the 5 year sentence if other one also confesses;

ii. 'not to confess' - then go free if the other does not confess or get the heavy 10 year sentence if the other one confesses.

The pay off matrix of the two prisoners i.e. A and B, is shown in Table 4.5.1. Box 1 shows that both A and B do not confess hence both will go free. Box 2 shows that A does not confess but B confesses hence A will get 10 years imprisonment and B will go free. Box 3 shows that A confesses but B does not confess, hence A will go free and B will get 10 years imprisonment. Box 4 shows that both A and B confess hence both will get 5 years of imprisonment.

Given the lack of communication between suspects and uncertainty about the loyalty of the other prisoner, both of them prefer to adopt the strategy of confession and get 5 years imprisonment. Certainly, this is a worse situation as compared to the adoption of 'no confession' strategy by both prisoners. The 'dominant' strategy which implies the rule 'expect the worst from the others' leads to a worse position than the prisoners need to be in. Had there been communication between them or had they trusted each other, they both would have opted for the strategy of 'no confession' and both would go free, This could have been the best strategy to maximising their gains. But they did not opt for it because of lack of trust between them.

This example of prisoners' dilemma or distrust of each other's action leading to sub-optimal solution, can be applicable to oligopoly firms facing the conditions of uncertainty about rival firm's strategies. This concept proves that how cooperation between firms is difficult because of uncertainty or lack of trust about other's strategy. It also shows that firms benefit

సహచరులు ఒకరినొకరు విశ్వసించడం నేర్చుకున్నట్లయితే, వారు ఇద్దరూ 'నేరం ఒప్పుకోవక పోవడం' అనే రెండవ వ్యూహాన్ని ఎంచుకుంటారు. దీనివల్ల ఇద్దరూ స్వేచ్ఛగా వెళ్లి లాభం పొందుతారు.

ఇతరుల చర్యపై అపనమ్మకం వల్ల ఏర్పడే ఖైదీల సంధిగ్ధత ఏవిధంగా అసంపూర్తిస్థాయి పరిష్కారంకు దారితీస్తుందో అనేది అనిశ్చితి పరిస్థితులను ఎదుర్కొంటున్న పరిమిత స్వామ్య సంస్థలకు వర్తిస్తుంది. ఇతరుల వ్యూహంపై అనిశ్చితి లేదా విశ్వాసం లేకపోవడం వల్ల సంస్థల మధ్య సహకారం ఎలా కష్టమో ఈ భావన రుజువు చేస్తుంది. సంస్థలు సహకరిస్తే ఒకరికొకరు ప్రయోజనం పొందుతారని లేదా వారు విభేదిస్తే నష్ట పడతారని ఇది చూపిస్తుంది. సంస్థల మధ్య సహకారం లేకపోవడం వల్ల వారికి అసంపూర్తి పరిష్కారాలు లభిస్తాయి. కానీ వారు సహకరించుకోకుండా పోటీపడితే అది సమాజానికి ప్రయోజనకరంగా ఉండవచ్చు.

4.5.7 కింక్ డిమాండ్ కర్వ్ మోడల్ – ధర దృఢత్వం

కింక్ డిమాండ్ కర్వ్ (KDC) మోడల్ అనేది పరిమిత స్వామ్య మార్కెట్‌లో ఒక సంస్థ యొక్క ధర దృఢత్వం మరియు సమతౌల్యతను వివరించే ప్రత్యేకమైన భావన. దీనిని హాల్ & హిచ్ మరియు పాల్ స్వీజీ అను ఆర్థిక వేత్తలు విడి విడిగా అభివృద్ధి చేశారు. హాల్ మరియు హిచ్ KDCని పరిమిత స్వామ్యంలో ఒకసారి సగటు ధర సూత్రం ఆధారంగా ధర నిర్ణయించబడిన తర్వాత, ఒక సంస్థ ధర ఎందుకు దృఢంగా ఉంటుందో చెప్పటానికి వివరణగా అభివృద్ధి చేశారు. మరొక విధంగా, పాల్ స్వీజీ KDCని పరిమిత స్వామ్యంలో సంస్థ యొక్క సమతౌల్య ధర, పరిమాణం నిర్ణయంను వివరించే సాధనంగా అభివృద్ధి చేశాడు.

1. KDC మోడల్ యొక్క ప్రాథమిక భావన

పరిమిత స్వామ్యం మార్కెట్లో సంస్థ కింక్ డిమాండ్ కర్వ్‌ను (KDC) కలిగియుంటుంది. దీనికి కారణం, డిమాండ్ రేఖలో ధర వ్యాకోచత్వంలో తేడా. ఇది పటం 4.5.2లో వివరింపబడింది. ఇక్కడ dKD అనేది కింక్ డిమాండ్ కర్వ్ (KDC). ఇక్కడ కింక్ పై భాగం (dK) సాపేక్ష వ్యాకోచత్వంగా ఉంటుంది. మరియు కింక్ యొక్క దిగువ భాగం (KD) సాపేక్ష అవ్యాకోచత్వంగా ఉంటుంది. అంటే ధరలో వచ్చిన మార్పుకు డిమాండ్ పరిమాణ యొక్క ప్రతిస్పందన KDC ఎగువ భాగంలో చాలా ఎక్కువగా, దిగువ భాగంలో చాలా తక్కువగా ఉంటుంది. ఈ వ్యాకోచత్వ తేడాలకు కారణం పరిమితస్వామ్యంలో సంస్థల ప్రవర్తన. అది ఒక సంస్థ, ప్రస్తుత మార్కెట్ ధర కంటే, తన ధరను తగ్గిస్తే, దాని పోటీ సంస్థలు దానిని అనుసరించి వాటి ధరను కూడా

each other if they cooperate or end in loss if they conflict. Lack of cooperation among firms lead to sub-optimal solutions for them. But it may be beneficial to the society if they do not cooperate but compete each other.

Prisoner A's Strategies	Prisoner B's Strategies: Confession	Prisoner B's Strategies: No - Confession
No - Confession	1: A 0 Years, B 0 Years	2: A 10 Years, B 0 Years
Confession	3: A 0 Years, B 10 Years	4: A 5 Years, B 5 Years

Table 4.5.1: Prisoners' Dilemma

4.5.7 Kink Demand Curve Model and Price Rigidity

Kink demand curve (KDC) model is a peculiar concept in oligopoly market to explain price rigidity and equilibrium of a firm. It was separately developed by Hall & Hitch and Paul Sweezy. Hall and Hitch developed KDC as an explanation to describe why the price in oligopoly, once determined on the basis of average-cost principle, will remain rigid or sticky. On the other hand, Paul Sweezy developed KDC as a tool to explain determination of equilibrium price and output of a firm in oligopoly.

1. Basic idea of KDC model

The firm in oligopoly faces KDC because of price elasticity differences in its demand curve as shown in Figure 4.5.2. Here dKD is kink demand curve (KDC) faced by a firm where the upper part of kink (dK) is relatively elastic and the lower part of kink (KD) is relatively inelastic. That means the response of quantity demand to change in price is very high on the upper part and is very low on the lower part of KDC. This elasticity differences in KDC faced by oligopolistic firm is because of a particular behavior of firms in the market. That

తగ్గిస్తాయి మరోవైపు, ప్రస్తుత స్థాయి కంటే ధరను పెంచినట్లయితే, దాని పోటీ సంస్థలు దానిని అనుసరించవు'. ప్రత్యర్థి సంస్థలు ధరల తగ్గింపులను అనుసరిస్తాయి కానీ ధరల పెరుగుదలను అనుసరించవు. ఈ ప్రవర్తన కారణంగా, మార్కెట్లో ఉన్న ధరను తగ్గించడం లేదా పెంచడం ద్వారా సంస్థ ఏమీ పొందదు. తత్ఫలితంగా, పరిమిత స్వామ్య మార్కెట్‌లోని సంస్థలు ధరలను మార్చకుండా లేదా దృఢంగా ఉంచే అవకాశం ఉంది. డిమాండ్ కర్వ్ మీద కింక్ అనేది మార్కెట్లో ఉన్న ధర వద్ద ఏర్పడుతుంది. పటం 4.5.2లో చూపిన విధంగా, OP అనేది కింక్ 'K' వద్ద ఉన్న ధర మరియు అక్కడ పరిమాణం OMగా నిర్ణయించబడుతుంది. తరువాత మనం KDC ఉన్న సంస్థలో ఉత్పత్తి వ్యయం మరియు డిమాండ్‌లో మార్పుకు ప్రతిస్పందనగా ధర, అవుట్‌పుట్‌లో మార్పు గురించి చర్చిద్దాము.

2. ఉత్పత్తి వ్యయంలో మార్పు

పరిమిత స్వామ్యంలో ఉత్పత్తి వ్యయంలో మార్పు వల్ల ధర, పరిమాణంలో మార్పుని పటం 4.5.3 సహాయంతో వివరించబడింది. dKD కింక్ డిమాండ్ కర్వ్‌కి సంబంధించిన ఉపాంత రాబడి రేఖలో (MR) కింక్ కారణంగా అంతరాయం (discontinuity) ఏర్పడుతుంది. KDC ధర వ్యాకోచత్వంలో తేడాలు ఎక్కువ ఉంటే, ఎక్కువ ఎత్తైన కింక్ ఏర్పడి, MR రేఖలో అంతరాయం ఎక్కువగా ఉంటుంది. సంస్థ యొక్క సమతౌల్యం MR=MC వద్ద ఏర్పడి ధర మరియు పరిమాణ నిర్ణయించబడతాయి. ఇక్కడ MC రేఖMRలో అంతరాయ ప్రదేశం గుండా వెళతుంది. అలా MC రేఖ MR అంతరాయం గుండా వెళుతున్నంత కాలం, సమతౌల్య ధర మరియు పరిమాణంలో ఎలాంటి మార్పు ఉండదు. పటం 4.5.3లో చూపిన విధంగా ఉత్పత్తి వ్యయం పెరిగినప్పుడు ఉపాంత వ్యయం MC1 నుండి MC2కి పెరుగుతుంది, రెండూ MR యొక్క అంతరాయం గుండా వెళతాయి. ఇక్కడ సమతౌల్య ధర, పరిమాణం మారవు.

వ్యయంలో మార్పు, పెరుగుదల లేదా తగ్గుదల, MR యొక్క అంతరాయ భాగం నుండి MC బయటకు వెళితే, అది ధరలో మార్పుకు దారి తీస్తుంది. పన్ను రేటు పెరుగుదల లేదా సాధారణ ముడిసరుకు ధరల పెరుగుదల కారణంగా పరిశ్రమలోని అన్ని సంస్థల ఉత్పత్తి వ్యయాలు సమానంగా పెరిగిన సందర్భంలో సంస్థల ధర మారవచ్చు. అప్పుడు కింక్ పాయింట్ డిమాండ్ రేఖ మీద ఎడమవైపుకి పైకి మారుతుంది.అప్పుడు సమతౌల్యం అధిక ధర మరియు తక్కువ పరిమాణం వద్ద ఏర్పడుతుంది.

is 'each firm in oligopoly believes that if it lowers the price below the prevailing level, its competitors will follow it and will lower their price; on the other hand, if it raises the price above the prevailing level, its competitors will not follow it'. The rival firms will match the price cuts but not price increases. Because of this behaviour, the firm will not gain anything by either lowering or raising the prevailing price in the market. As a result the firms in the oligopoly market are likely to keep the prices unchanged or rigid. The kink in demand curve takes place at the prevailing price in the market. OP is the prevailing price at kink 'K' and there the output OM is determined as shown in Figure 4.5.2. Next we discuss the change in price and output in response to change in cost and demand in KDC firm.



Figure 4.5.2: Kink demand curve model

2. *The case of change in cost*

The influence of change in cost on price and output in oligopoly firms is explained with the help of Figure 4.5.3. Here the marginal revenue (MR) curve corresponding to kink demand curve dKD is discontinuous because of the kink. Higher the

3. డిమాండ్ మార్పు కేసు

KDC మోడల్ లో డిమాండ్ మార్పు ఉత్పత్తి పరిమాణంను ప్రభావితం చేస్తుంది, కానీ ధరను ప్రభావితం చెయ్యదు. ఇది పటం 4.5.4 సహాయంతో వివరించబడింది. KDC సంస్థలో MC రేఖ కొత్త MR అంతరాయం పరిధిలో ఉన్నంతవరకు, డిమాండ్ రేఖ లో మార్పు ధర మీద కాకుండా పరిమాణంపై ప్రభావం చూపుతుంది. డిమాండ్ రేఖ dKD నుండి dKD'కి మారినప్పుడు, సంబంధిత ఉపాంత రాబడి రేఖ MR నుండి MR' కి మారుతుంది. వ్యయంలో ఎటువంటి మార్పు లేకుండా, ఉపాంత వ్యయం (MC) అలాగే ఉంటుంది మరియు MR యొక్క అంతరాయం భాగం గుండా వెళుతుంది. సమతౌల్యం MR = MC వద్ద జరుగుతుంది. ఇక్కడ సమతౌల్య ధర OP వద్ద అలాగే ఉంటుంది, అయితే పరిమాణం OM నుండి OM' కి మారుతుంది.

అందువల్ల, KDC పరిమిత స్వామ్య సంస్థలో ఉత్పత్తి వ్యయం మారినప్పుడు, MC రేఖ MR అంతరాయంలో ఉన్నంత వరకు మాత్రమే ధర దృఢత్వం ఉంది. కానీ డిమాండ్‌లో మార్పు వచ్చినప్పుడు, ధరలో కాకుండా పరిమాణంలో మార్పు ఉండవచ్చు.

4. KDC మోడల్ విమర్శ

KDC మోడల్ అనేది బలంగా పోటీపడుతున్న పరిమిత స్వామ్య మార్కెట్‌లో వాస్తవికతను వివరిస్తుంది. ఏదేమైనా, ఈ మోడల్ కొన్ని అంశాల ఆధారంగా విమర్శించబడింది. KDC మోడల్ సంస్థల మొదటి ధర, పరిమాణంల నిర్ణయాలను వివరించలేదు. స్వీజీ యొక్క KDC మోడల్ ఏ స్థాయి ధర వద్ద కింక్ ఏర్పడుతుందో వివరించలేదు. ఇది కింక్ యొక్క ఎత్తును వివరించదు. అందువల్ల ఇది ధరల సిద్ధాంతం కాదు. ఒకసారి ధర నిర్ణయింపబడిన తర్వాత ధర ఎందుకు దృఢంగా ఉంటుందో వివరించే ఒక సాధనం మాత్రమే. ఈ KDC మోడల్ పరిమితస్వామ్య మార్కెట్‌లో ధర కార్టెల్స్, ధర నాయకత్వం ఉన్న సందర్భాలలో వర్తించదు. అలాగే KDC మోడల్‌లోని ధర దృఢత్వం ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉన్నప్పుడు మాత్రమే వర్తిస్తుంది, కానీ ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో ఉన్నపుడు కాదు. కారణం ఈ సమయంలో ధరలు పెరిగే అవకాశం ఉన్నది.

4.5.8 ముగింపు

పరిమిత స్వామ్య మార్కెట్ అనేది కొన్ని సంస్థలు మాత్రమే పోటీపడే మార్కెట్. ఈ మార్కెట్ ఇతర వాటి కంటే వాస్తవమైనది. పరిమిత స్వామ్య మార్కెట్‌ను రెండు

Kink that is higher the difference in elasticities of KDC, higher is the discontinuity in MR curve. We know that a firm's equilibrium takes place at the condition of MR = MC where price and output are determined. The corresponding marginal cost (MC) curve passes through the discontinuity in MR. As long as MC passes through the discontinuity of MR, there is no change in equilibrium price and output. In Figure 4.5.3, initially at dKD demand, MR and MC, the equilibrium price is OP and output is OM. The change in cost will cause a shift in the MC curve. When there is a rise in production, the MC increases from MC1 to MC2, both of them pass through the MR's discontinuity. Here the equilibrium price and output remain same at OP and OM respectively. This shows that the change in production cost does not influence the price and output as long as MCs pass through the discontinuity in the same MR. If change in cost, either increase or decrease, pushes the MC out of MR's discontinuity part, it will lead to change in price. The price of a firm can be changed in a case when the cost of all firms in the industry rise equally either due to increase in tax rate or rise in prices of common raw material. In this circumstance, the firm will increase its price with the certainty that other firms in the industry will follow since their costs are also similarly affected. Then the point of Kink shifts upward to the left and equilibrium is established at a higher price and a lower output.



Figure 4.5.3 : Kink Demand curve model when change in cost

రకాలుగా వర్గీకరించవచ్చు, సంస్థలు పరస్పరం ఆధారపడటం – కొల్యూసివ్ మార్కెట్ మరియు పరస్పరం పోటీపడటం – నాన్–కొల్యూసివ్. కొల్యూసివ్ మార్కెట్ కార్టెల్, ధర నాయకత్వ నమూనాలుగా వర్గీకరించబడింది. నాన్–కొల్యూసివ్ పరిమితస్వామ్య మార్కెట్‌లో కంపెనీలు ఒకదానితో ఒకటి పోటీపడి తమ లాభాలను పెంచుకుంటాయి. ఇక్కడ అనేక నమూనాలు ఉన్నాయి. అవి కోర్నాట్ మోడల్, ఎడ్జ్‌వర్త్ సొల్యూషన్ మోడల్, స్టాకిల్బెర్గ్ మోడల్, చాంబర్లిన్ మోడల్, ఖైదీల సందిగ్ధత మోడల్ మరియు కింక్ డిమాండ్ కర్వ్ మోడల్. పరిమిత స్వామ్య మార్కెట్లో, కింక్ డిమాండ్ కర్వ్ మోడల్ అనేది ధర దృఢత్వం మరియు మార్కెట్ ధర, పరిమాణం నిర్ణయాన్ని వివరిస్తుంది.

3. *The case of change in demand*

On the other hand, the change in demand in the KDC model will affect the output but not the price. This is explained with the help of Figure 4.5.4. Shift in demand curve in KDC firm affects the volume of output, but not the level of price as long as the MC passes within the range of discontinuity of new MR. At the initial demand curve dKD, the initial equilibrium takes place at MR=MC where the equilibrium price is OP and output is OM. When the demand curve shifts from dKD to d'K'D', the corresponding marginal revenue curve shifts from MR to MR'. At no change in costs, marginal cost (MC) remains the same and passes through the discontinuity part of MR'. The equilibrium takes place at MR'=MC where the equilibrium price remains same at OP but the output changes from OM to OM'.

Therefore, there is price rigidity in oligopoly firms which faces KDC when the cost changes only as long as the MC curve passes through discontinuity in MR. But there may be change in output, not the price, in case of change in demand.



Figure 4.5.4 : Kink Demand curve model when change in demand

4. *Critical evaluation of KDC model*

Prima facie, the KDC model seems to be realistic in a strongly competing oligopolistic market. However, this model is criticised based on the following counts. The KDC model does not explain the initial price and output decisions of firms. The Sweezy's KDC model does not explain the level of price at which the kink will occur. It will not explain the height of kink. Hence it is not a theory of pricing, rather a tool for explaining why the price, once determined one way or another, will be rigid or remain fixed. This KDC model does not apply to the cases of oligopoly markets with price cartels and price leadership. Also the price rigidity in the KDC model is applicable only during the economy's depression period, but not during the boom period as the prices will tend to rise then.

4.5.8 Summary

Oligopoly is a market operating few firms but not many. This market is more realistic than others. Oligopoly markets can be classified into two types such as collusive where firms function with interdependency and non-collusive where they function by competing with each other. Collusive oligopoly is again classified as cartel and price leadership models. In the cartel, firms surrender their decision making powers to a central authority which protects the interest of all. Cartels can be classified into profit sharing and market sharing cartels. Price leadership is where one firm decides the price as leader in the market and other firms follow it as followers. A firm will be decided as the leader based on its low cost or market dominance or experience & respect.

The non-collusive oligopoly market is where firms compete with each other and maximise their profits. There are several models here. Cournot model is the first among all where firms compete with each other by adjusting the output share without any recognition of mutual interdependence. Edgeworth's solution model shows that firms compete with each other by adjusting the price without any recognition of mutual interdependence. The Stackleberg model shows that firms in oligopoly compete with each other by recognizing the interdependency but reach no stable equilibrium when both the firms are sophisticated. But the Chamberlin model shows

that firms in oligopoly compete with each other by recognizing the interdependency and also reach stable equilibrium. Prisoners' dilemma shows how the firms end up in sub-optimal solutions if they do not cooperate or trust each other.

Kink demand curve model explains the price rigidity and price and output determination in the oligopoly market. The price rigidity is due to kink demand curve that an oligopolistic firm faces which is the result of the differences in elasticities in demand. The price and output remain same when there is change in cost and as long as it's marginal cost lies in discontinuity of marginal revenue. But output is changed, but not the price when there is change in demand.

GLOSSARY

- **Oligopoly:** Oligopoly is the form of imperfect market situation where only few sellers operate but not many
- **Collusive oligopoly:** Collusive oligopoly is where firms function interdependently in their decision makings
- **Cartel:** Cartel means direct agreement among competing firms in oligopoly market for their mutual interdependence
- **Price leadership:** Price leadership is a form of collusive oligopoly market where one firm sets the price as leader and other firms follow it.
- **Prisoners' dilemma:** Prisoners' dilemma is an important game model that explains how rival firms in the oligopoly market behave selfishly contrary to common interest and end in sub-optimal solutions.
- **Kink demand curve:** Kink demand curve is concept in oligopoly market to explain price rigidity and equilibrium of a firm

Test your understanding

1. Which is not the feature of oligopoly market?
   a) Many sellers
   b) Many buyers
   c) Interdependence between firms
   d) Product differentiation

2. Cartel function with the following features
   a) Central authority decides the price
   b) Joint profit sharing
   c) Market sharing
   d) all a, b and c.
3. Barometric price leadership refers to
   a) Low-cost firm
   b) Dominant firm
   c) Old and experienced firm
   d) None
4. Feature of Cournot model
   a) Two firms competition
   b) Zero cost
   c) Output adjustment
   d) All a,b and c
5. Kink in kink demand curve model is the result of
   a) Price differentiation
   b) Output differentiation
   c) Elasticity differentiation
   d) None

Answers: 1.a 2.d 3.c 4.d 5. c.

E-corner:

Non-collusive Oligopoly Models: https://bit.ly/3Am8eZd

Oligopoly: Non-collusive models: https://epgp.inflibnet.ac.in/Home/ViewSubject?catid=11

Collusive and Non-collusive Models: https://epgp.inflibnet.ac.in/Home/ViewSubject?catid=11

MODULE 5

THEORY OF DISTRIBUTION

Learning Outcomes :

At the end of this chapter, the student is expected to demonstrate the following outcomes

1. Understand the marginal productivity and modern theory of distribution as the base of factor prices determination.
2. Understand and analyse the concepts of rent and theories of rent determination.
3. Understand and analyse the theories of wage determination.
4. Understand and analyse the theories of interest determination.
5. Understand and analyse the theories of profit determination.

Module Overview

We know that production of goods and services requires different resources also called as factors of production such as land, labour, capital and entrepreneurship. The owners of these factors shall be paid the prices for their use in production. The pricing of factors of production is the subject matter of discussion in this module. The theory of factor pricing is popularly called the theory of distribution. The market that deals with determination of factor's employment and prices is called factor market or distribution market. Fair distribution or right factor payment is important for their efficient use and also for ensuring adequate employment, income, and welfare for the people at large. Knowing these all how do we determine the payments to the factors employed

in a production? Hence this section essentially deals with this question of the functioning of the factor market and how the factor payments/prices are determined such as rent for land, wages for labour, interest for capital and profit for entrepreneurship.

To study the learning objectives the section is divided into five chapters. First chapter discusses the concepts i.e functional and personal and theories of distribution i.e. marginal productivity theory and modern theory as the bases of factor price determination. Second chapter discusses the concepts of rent and theories of rent determination such as Recardian and Marshallian. Third chapter studies the theories of wage determination such as subsistence, standard of living and modern theory of wages. Fourth chapter deals with the theories of interest determination such as classical, loanable funds and liquidity preference. Fifth chapter deals with the theories of profit determination such as risk, uncertainty, dynamic and innovation.

CHAPTER 5.1: CONCEPTS AND THEORIES IN DISTRIBUTION

5.1.1 Introduction

Distribution in economics deals with payments to factors of production for their use in the production of commodities. The factors of production are land, labour, capital and entrepreneurship. The factor payments are rent for land, wage for labour, interest for capital and profit for entrepreneurship. Fair distribution or right factor payment is important for the efficient use of factors and thereby ensure adequate employment, income, and welfare for the people.

We know that prices of commodities are determined by their demand and supply forces. Similarly, the prices of factors of production are also determined by their demand and supply forces to the maximum extent. The demand for factors of production is called indirect *or derived demand* as their demand is indirectly derived from the demand for commodities that they will produce. The demand for factors i.e. land and labour that are used in the agricultural sector, depends on the demand for agricultural commodities. When the demand for fruits rises, farmers would try to enhance the production of fruits which in turn increases the demand for more land and labour for cultivation of fruits. This would ultimately lead to a spike in rent for land and wages for labour.

In this context, this chapter studies different concepts of distribution as functional and personal and also theories of distribution such as marginal productivity and modern theory which are the basis for determination of factor prices in a market economy.

5.1.2 Concepts of Distribution

Distribution in economics is related to determination of prices or payments for the factors of production. This distribution can be studied in two ways such as personal and functional. This classification is based on the type of unit in analysis of distribution. If the distribution is related to persons then it is called as personal distribution. If it is related to factors of production then it is called

అధ్యాయం 5.1 : పంపిణీ భావనలు మరియు సిద్ధాంతాలు

5.1.1 పరిచయం

అర్థశాస్త్రంలో పంపిణీ అనేది వస్తుసేవల ఉత్పత్తిలో ఉపయోగించే ఉత్పత్తి కారకాల/వనరుల ధర చెల్లింపునకు సంబంధించింది. ఉత్పత్తి కారకాల చెల్లింపులు అనగా భూమికి అద్దె, కార్మికులకు వేతనాలు, మూలధనానికి వడ్డీ మరియు వ్యవస్థాపనకు లాభం. ఉత్పత్తి కారకాలకు సరైన చెల్లింపులు చేయడం అనేది వాటిని సమర్థవంతంగా ఉపయోగించి తద్వారా ప్రజలకు తగిన ఉపాధి, ఆదాయం, సంక్షేమాన్ని సమకూర్చడమే. వస్తుసేవల ధరలు వాటి డిమాండ్, సప్లై కారకాల ద్వారా నిర్ణయించబడతాయని మనకు తెలుసు. అదేవిధంగా ఉత్పత్తి కారకాల ధరలు కూడా వాటి డిమాండ్, సప్లై కారకాల ద్వారా నిర్ణయించబడతాయి. ఉత్పత్తి కారకాల డిమాండ్‌ను పరోక్ష లేదా ఉత్పన్న డిమాండ్ అంటారు. ఎందుకంటే వాటి డిమాండ్ పరోక్షంగా అవి ఉత్పత్తి చేసే వస్తుసేవల డిమాండ్ నుండి తీసుకోబడింది. వ్యవసాయ రంగంలో ఉపయోగించే భూమి మరియు కార్మికుల డిమాండ్ అవి తయారుచేసే వ్యవసాయ ఉత్పత్తుల డిమాండ్‌పై ఆధారపడి ఉంటుంది. పండ్లకు డిమాండ్ పెరిగినప్పుడు, రైతులు పండ్ల ఉత్పత్తిని పెంచడానికి ప్రయత్నిస్తారు, ఇది పండ్ల సాగులో ఎక్కువ భూమి మరియు కార్మికుల డిమాండ్‌ను పెంచుతుంది. తద్వారా భూమికి అధిక బాటకం మరియు శ్రమకు ఎక్కువ వేతనాలు లభించవచ్చు.

ఈ సందర్భంలో, ఈ చాప్టర్ విభిన్న పంపిణీ భావనలను-ఫంక్షనల్ మరియు పర్సనల్ మరియు పంపిణీ సిద్ధాంతాలను - ఉపాంత ఉత్పాదకత మరియు ఆధునిక సిద్ధాంతాలను అధ్యయనం చేస్తుంది. ఇవి మార్కెట్ ఎకానమీలో ఉత్పత్తి కారకాల ధరల నిర్ణయానికి ఆధారం.

5.1.2 పంపిణీ భావనలు

ఆర్థికశాస్త్రంలో పంపిణీ అనేది ఉత్పత్తి కారకాలకు చెల్లించే ధరలకు సంబంధించినది. ఈ పంపిణీని వ్యక్తిగత మరియు ఫంక్షనల్ అను రెండు విధాలుగా అధ్యయనం చేయవచ్చు. పంపిణీ వ్యక్తులకు సంబంధించినది అయితే దానిని వ్యక్తిగత పంపిణీ అంటారు. పంపిణీ ఉత్పత్తి కారకాలకు సంబంధించినది అయితే దానిని ఫంక్షనల్ పంపిణీ అంటారు. ఆర్థిక వ్యవస్థలోని వ్యక్తులు, సంస్థలు మరియు వివిధ రంగాల మధ్య ఆదాయం ఎలా పంపిణీ చేయబడుతుందో విశ్లేషించడానికి ఈరకమైన పంపిణీ భావనల విశ్లేషణ అవసరం.

1. వ్యక్తిగత పంపిణీ

వ్యక్తిగత పంపిణీ అనేది వివిధ ఉత్పత్తి కారకాల యజమానులైన వ్యక్తుల మధ్య జాతీయ ఆదాయ పంపిణీని సూచిస్తుంది. ఇక్కడ వ్యక్తులకు మొత్తం ఆదాయం అనేది

as functional distribution. This analysis is important in the theory of distribution to analyse how the income is distributed among persons and sectors in the economy.

1. Personal Distribution

Personal distribution refers to the distribution of national income among the persons who are the owners of different factors of production. Here total income to persons is matter but not the sources of income. The income of a person may be earned through different factors owned by her/him. Suppose a person has income of Rs 5 lakh per year where some part may come from employment of his labour for wages, some part may come from leasing of his land for rent, some part may come from lending out the capital for interest and some part may come from organization abilities i.e. entrepreneurship in any production/business for profit. Here the total income of persons is important. This kind of study of individual income pattern is called personal distribution.

2. Functional Distribution

Functional distribution refers to distribution of national income among factors of production such as land, labour, capital and entrepreneurship for their services rendered in production of commodities. According to this analysis, each factor would get its share as per its contribution in total value of production or income. For example, out of the total national income of Rs 100 in an economy, the labour would get wages of Rs 50, the capital would get interest of Rs 20, the land would get rent of Rs 10 and the entrepreneur would get profit as Rs 20. This can be of two types such as macro and micro. Macro functional distribution deals with distribution of income among the factors at national level and micro functional distribution deals with distribution of income among the factors at the level of firm or industry or sector.

5.1.3 Marginal Productivity Theory of Distribution

Generally in any work, we will be rewarded as per our efforts. So is the case in economics where factors of production are paid the price as per their contributions in the production. This is the

ముఖ్యం, కానీ ఆదాయ వనరులు కాదు. ఒక వ్యక్తి తనకు చెందిన వివిధ వనరుల/కారకాల ద్వారా ఆదాయం సంపాదించవచ్చు. ఒక వ్యక్తి ఒక లక్ష రూపాయల ఆదాయం కలిగి ఉంటాడని అనుకుందాం, అక్కడ కొంత భాగం అతని శ్రమ వేతనం ద్వారా రావచ్చు, కొంత భాగం అతని భూమిని కౌలుకు ఇవ్వడం ద్వారా బాటకం రూపంలో రావచ్చు, కొంత భాగం అప్పుగా ఇచ్చిన అతని మూలధనానికి వచ్చే వడ్డీ రూపంలో రావచ్చు, మరి కొంత భాగం ఏదైనా ఉత్పత్తి/వ్యాపార వ్యవస్థాపకత వల్ల వచ్చే లాభం కావచ్చు. ఇక్కడ వ్యక్తుల మొత్తం ఆదాయం ముఖ్యం. ఈ రకమైన వ్యక్తిగత ఆదాయ తీరును అధ్యయనం చెయ్యడాన్ని వ్యక్తిగత పంపిణీ అంటారు.

2. ఫంక్షనల్ డిస్ట్రిబ్యూషన్

ఫంక్షనల్ డిస్ట్రిబ్యూషన్ అంటే భూమి, కార్మిక, మూలధనం మరియు వ్యవస్థాపకత వంటి ఉత్పత్తి కారకాల మధ్య జాతీయ ఆదాయ పంపిణీ. ఈ విశ్లేషణ ప్రకారం, ప్రతి ఉత్పత్తి కారకం, మొత్తం ఉత్పత్తి విలువ లేదా ఆదాయంలో దాని వాటాను పొందుతుంది. ఉదాహరణకు, ఆర్థిక వ్యవస్థలో మొత్తం జాతీయ ఆదాయం రూ. 100 అనుకుంటే, దానిలో కార్మికులకు వేతనాలు రూ. 50, మూలధనానికి వడ్డీ రూ. 20, భూమికి బాటకం రూ. 10, మరియు వ్యాపారవేత్తలకు లాభం రూ. 20లు లభించవచ్చు. ఇది మాక్రో మరియు మైక్రో వంటి రెండు రకాలుగా ఉండవచ్చు. మాక్రో ఫంక్షనల్ డిస్ట్రిబ్యూషన్ అనేది జాతీయ స్థాయిలో ఉత్పత్తి కారకాల మధ్య ఆదాయ పంపిణీకి సంబంధించినది. మైక్రో ఫంక్షనల్ డిస్ట్రిబ్యూషన్ అనేది సంస్థ లేదా పరిశ్రమ లేదా ఆర్థిక రంగ స్థాయిలో ఉత్పత్తి కారకాల మధ్య ఆదాయ పంపిణీకి సంబంధించినది.

5.1.3 ఉపాంత ఉత్పాదకత పంపిణీ సిద్ధాంతం (MPTD)

సాధారణంగా ఏదైనా పనిలో మన వంతు కృషి ప్రకారం మనకు ఫలితం లభిస్తుంది. అర్థ శాస్త్రంలో కూడా ఉత్పత్తి కారకాలకు ధర ఉత్పత్తిలో వాటి కృషి పాత్ర ప్రకారం చెల్లించబడుతాయి. ఈ సూత్రమే ఉపాంత ఉత్పాదకత పంపిణీ సిద్ధాంతం (MPTD)కు ఆధారం. ఉపాంత ఉత్పాదకత అనేది ఉత్పత్తి కారకంను అదనంగా ఒక యూనిట్ పెంచటం వల్ల మొత్తం ఉత్పత్తిలో వచ్చే పెరుగుదల. ఒక కార్మికుని అదనంగా పెంచటం వల్ల వరి పంట మొత్తం ఉత్పత్తి 20 కిలోలు పెరిగితే, కార్మిక కారకం యొక్క ఉపాంత ఉత్పాదకత 20 కిలోల వరి ధాన్యం లేదా దాని మార్కెట్ విలువ (1 కిలో వరి ధాన్యం రూ. 20 వద్ద దాని విలువ రూ. 400)కు సమానం. MPDT ప్రకారం పరిపూర్ణ పోటీ మార్కెట్లో, ఉత్పత్తి కారకాలకు చెల్లించే ధర వాటి ఉపాంత ఉత్పాదకతకు సమానంగా ఉంటుంది. ఈ సందర్భంలో, MPTD ప్రకారం, కార్మికునికి రోజుకు వేతనం అతని ఉపాంత ఉత్పాదకతకు సమానమైన రూ. 400 చెల్లించబడుతుంది.

base of marginal productivity theory of distribution (MPTD). We have learnt in the previous chapters that marginal productivity is the additional output added to total output as result of employment of an additional unit of the factor. Suppose, if the total output of paddy crop is increased by 20 kg due to increase in one unit of labour (8 hours per day), then the marginal productivity of labour factor is 20kg of paddy in quantity or Rs.400 in value at Rs.20 of 1Kg paddy. MPTD states that under a perfect competition market for factors, factors of production are paid the prices equal to their marginal productivity. In this case, as per MPTD, the labour factor per day will be paid Rs.400 which is equal to its marginal productivity.

David Recardo and West were the economists who first used MPTD for the determination of rent for land.Later it was popularized by economists like J.B.Clark, Jevons, Wicksteed, Walras, Marshall, J.R. Hicks etc who had applied it for determi-nation of prices of all the factors of productions. But this is famously applied in determination of wages for labour.

i. Statements of MPTD :

J.B. Clark states that "under static conditions, every factor including entrepreneur would get a remuneration equal to its marginal product".

Marshall-Hicks viewed that "price of a factor such as wage rate of labour, rent of land are determined by demand for and supply of the factor and it is equal to marginal productivity of labour".

ii. Assumptions of MPTD :

The MPTD can hold true only in case of following assumptions.

a. There are perfect competition conditions in both product and factor markets where there are many sellers and buyers and factors are perfectly mobile from one place to another.

b. All the factors are identical in their quality and productive efficiency.

c. Factors are perfectly divisible and they can be perfectly substituted for one another.

డేవిడ్ రికార్డో మరియు వెస్ట్ అనే ఆర్థికవేత్తలు MPDTని మొట్టమొదట భూమికి బాటకం నిర్ణయించడానికి ఉపయోగించారు. తరువాత జెబి క్లార్క్, జెవోన్స్, విక్స్‌టీడ్, వాల్రాస్, మార్షల్, జె.ఆర్ హిక్స్ వంటి ఆర్థికవేత్తలు దీనిని మిగతా అన్ని ఉత్పత్తి కారకాల ధరల నిర్ధారణ కోసం వర్తింపజేసి, మరింత ప్రాచుర్యంలోకి తెచ్చారు. కానీ దీనిని ఎక్కువగా శ్రామికుల వేతనాల నిర్ణయానికి ఉపయోగించారు.

i. MPTD యొక్క ముఖ్య సూత్రాలు :

జె.బి క్లార్క్ పేర్కొన్న ప్రకారం "స్థిర పరిస్థితులలో, వ్యవస్థాపకుడితో సహా ప్రతి ఉత్పత్తి కారకం దాని ఉపాంత ఉత్పత్తికి సమానమైన పారితోషికాన్ని పొందుతుంది".

మార్షల్-హిక్స్ ప్రకారం "కార్మిక వేతన రేటు, భూమి అద్దె వంటి ఉత్పత్తి కారకం ధర వాటి డిమాండ్ మరియు సప్లై ద్వారా నిర్ణయించబడుతుంది. ఇది కార్మికుల ఉపాంత ఉత్పాదకతతో సమానం"

ii. MPTD యొక్క ప్రమేయాలు :

MPTD కింది ప్రమేయాల విషయంలో మాత్రమే అమలు అవుతుంది.

a. సంపూర్ణ పోటీ మార్కెట్ పరిస్థితులు అనగా వస్తుసేవల మరియు ఉత్పత్తి కారకాల మార్కెట్లలో ఎక్కువ మంది అమ్మకందారుల మరియు కొనుగోలు-దారులు ఉండి, కారకాలు ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి సంపూర్ణంగా కదులుతాయి.

b. అన్ని ఉత్పత్తి కారకాలు వాటి నాణ్యత మరియు ఉత్పాదక సామర్థ్యంలలో ఒకే విధంగా ఉంటాయి.

c. ఉత్పత్తి కారకాలు ఖచ్చితంగా విభజించబడతాయి మరియు అవి ఒకదానికొకటి సంపూర్ణ ప్రత్యామ్నాయంగా ఉంటాయి.

iii. MPTDలో భావనలు :

MPTD రుజువు చేయడానికి అనేక రకాల భావనలు తెలుకోవాలి. అవి ఉపాంత భౌతిక ఉత్పాదకత (MPP), ఉపాంత ఉత్పత్తి విలువ (MVP), ఉపాంత ఉత్పత్తి రాబడి (MRP), సగటు ఉత్పత్తి రాబడి (ARP), సగటు కారక వ్యయం (AFC) మరియు ఉపాంత కారకం వ్యయం (MFC).

ఈ భావనలను ఆచరణాత్మక అర్థంచేసుకోవడం కోసం, మనం శ్రమ కారకంను ఉపయోగించి వరి ధాన్యం ఉత్పత్తి చేసే ప్రక్రియను ఉదాహరణగా తీసుకొని వివరిస్తాము. ఇక్కడ శ్రమను మార్చడం ద్వారా వరి ధాన్యం ఉత్పత్తిని పెంచడం జరిగి, ఇతర కారకాలను స్థిరంగా ఉంచుతాము అనగా 'సెటెరిస్ పారిబస్' స్థితి ఉంటుంది.

iii. Concepts of MPTD

There are different concepts to provide proof of MPTD such as Marginal Physical Productivity (MPP), Value of Marginal Product (MVP), Marginal Revenue Product (MRP), Average Revenue Product (ARP), Average Factor Cost (AFC) and Marginal Factor Cost (MFC).For the purpose of practical understanding, we explain these concepts with the example of labour factor used in production of rice. Here the production of rice is increased by increase in labour units by keeping other factors constant i.e. ceteris paribus condition.The example data related to revenue concepts is given in Table 5.1.1 and cost concepts is given in Table 5.1.2.

a) Marginal Physical Product (MPP) :

MPP is an additional increase in the total physical product due to employment of an additional unit of the factor while keeping all other factors are kept constant. If total production of rice increased from 100kg to 120kg due to an increase in one unit of labour, then the MPP of labour is 20kg (i.e.120 - 100 = 20).

b) Value of Marginal Product (VMP) :

VMP of a factor is its MPP is multiplied by price of the product (VMP = MPP × Price). If the price of rice is Rs. 30 per kg, then VMP of labour is Rs. 600 (20 × 30 = 600).

c) Marginal Revenue Product (MRP) :

MRP of a factor is the additional increase in the total revenue of a product due to employment of an additional unit of factor. If total revenue of rice increased from Rs.600 to Rs.1200 due to increase in an additional unit of labour, then MRP of labour is Rs 600 (1200 - 600 = 600).

We can also calculate this by using marginal revenue (MR) by using MRP = MPP × MR. If MR is Rs 30, then MRP = 20 × 30 = Rs 600.

In Perfect competition factor market MRP = VMP since MR=P

In Imperfect competition factor market MRP < VMP since MR<P

a. **ఉపాంత భౌతిక ఉత్పాదన (MPP) :** ఒక ఉత్పత్తి కారకం యొక్క MPP అనేది, ఆకారకాన్ని అదనంగా ఒక యూనిట్ ఉపయోగించడం వల్ల మొత్తం భౌతిక ఉత్పత్తిలో వచ్చే అదనపు పెరుగుదల. ఇక్కడ మిగతా అన్ని ఇతర కారకాలు స్థిరంగా ఉంచబడతాయి. ఒక శ్రామికున్ని అదనంగా పెంచడం ద్వారా వరి ధాన్యం మొత్తం ఉత్పత్తి 100 కిలోల నుండి 120 కేజీలకు పెరిగితే, శ్రమ కారకం యొక్క MPP 20 కిలోలు (120 – 100 = 20).

b. **ఉపాంత ఉత్పత్తి విలువ (VMP) :** ఒక ఉత్పత్తి కారకం యొక్క VMP అనేది దాని యొక్క MPPని అది తయారుచేసే వస్తువు ధరతో గుణిస్తే వచ్చేది (VMP = MPP × ధర). వరి ధర కిలోకు రూ. 30 ఉంటే, శ్రమ కారకం యొక్క VMP రూ. 600 (20 × 30 = 600).

c. **ఉపాంత ఉత్పత్తి రాబడి (MRP):** ఒక ఉత్పత్తి కారకం యొక్క MRP అనేది, ఆకారకాన్ని అదనంగా ఒక యూనిట్ ఉపయోగించటం వల్ల మొత్తం ఉత్పత్తి రాబడిలో వచ్చే అదనపు పెరుగుదల.ఒక శ్రామికున్ని అదనంగా పెంచడం ద్వారా వరి ధాన్యం మొత్తం ఉత్పత్తి రాబడి రూ. 600 నుండి రూ. 1200కి పెరిగితే, శ్రమ కారకం యొక్క MRP రూ. 600 (1200 – 600 = 600). సంపూర్ణ పోటీ కారక మార్కెట్‌లో MRP = VMP i.e. MR = P

d. **సగటు ఉత్పత్తి రాబడి (ARP):** ARP అనేది సగటున ఒక ఉత్పత్తి కారకంను ఉపయోగించడం వల్ల వచ్చే సగటు ఆదాయం. ఇద్దరు శ్రామికులతో 1200 రూపాయల విలువైన వారి ధాన్యాన్ని ఉత్పత్తి చేస్తే, శ్రమ కారకం యొక్క ARP రూ. 600 (1200/2 = 600).

e. **సగటు కారక వ్యయం (AFC):** AFC అనేది ఒక యూనిట్ ఉత్పత్తి కారకంకు ఉపయోగించడం వల్ల సగటున అయ్యే ఉత్పత్తి వ్యయం. అంటే AFC/కారకం యూనిట్లసంఖ్య. ఇద్దరు శ్రామికులను ఉపయోగించడం వల్ల వరి ధాన్యం ఉత్పత్తి చెయ్యడానికి అయ్యే మొత్తం ఉత్పత్తి వ్యయం రూ. 1200 అయితే, శ్రమ కారకం యొక్క AFC రూ. 600 (1200/2 = 600).

f. **ఉపాంత కారక వ్యయం (MFC):** MFC అనేది ఉత్పత్తి కారకంను ఒక యూనిట్ అదనంగా ఉపయోగించటం వల్ల మొత్తం ఉత్పత్తి వ్యయంలో వచ్చే అదనపు మార్పు. శ్రామికులను 1 నుండి 2కి పెంచడం వల్ల వరి ధాన్యం యొక్క మొత్తం ఉత్పత్తి వ్యయం రూ. 600 నుండి రూ. 1200కి పెరిగితే, శ్రమ కారకం యొక్క MFC రూ. 600 (1200 – 600 = 600).

d) Average Revenue Product (ARP):

ARP is average revenue per unit of a factor of production. If 2 units of labour produced rice with value of Rs 1200, then ARP of labour is Rs 600 (1200/2 = 600).

e) Average Factor Cost (AFC): AFC is the cost of production per unit of factors i.e. AFC/No units of factor. If total production cost of rice is Rs 1200 which is produced by using 2 units of labour, then AFC of labour is Rs 600 (1200/2 = 600).

f) Marginal Factor Cost (MFC): MFC is additional cost of production per additional unit of factor. If the total production of rice increased from Rs 600 to Rs1200 because of the increase in employment of labour units from 1 to 2, then the MFC of labour is Rs 600 (1200-600 =600).

iv. The Revenue and Demand of Factors

The demand for a factor depends on its productivity or revenue earning capacity such as MPP or its money value MRP. When a factor is increasingly used in a production, its MPP initially increases but diminishes later. Similar pattern is followed in its monetary value concepts that are MRP and VMP where they initially increase and later diminishes. Accordingly the MRP and VMP lines show inverted 'U' shape. Similarly, ARP of factor increase initially later diminishes. Hence ARP line also shows inverted 'U' shape. This is because of the law of variable proportions as studied in previous chapters. In a perfect competition market, factor price (P) is equal to its marginal revenue (MR), accordingly VMP=MRP (see their definitions above for clarity) and hence the lines of VMP and MRP become the same.

The relationship between ARP and MRP is shown in Table 5.1.1 and corresponding Figure 5.1.1 where number of units of factors (labour) are shown on X-axis and its ARP and MRP are shown on Y-axis. ARP is equal to MRP at point A where the 4th unit of labour is employed. Here initially MRP is higher than ARP before A point, next MRP starts declining much faster, cuts ARP at its maximum point and later it goes below MRP curve. The part of downward slope from left to right in

iv. ఉత్పత్తి కారకం రాబడి మరియు డిమాండ్

ఒక ఉత్పత్తి కారకం యొక్క డిమాండ్ దాని ఉత్పాదన, రాబడి సామర్థ్యంలపై ఆధారపడి ఉంటుంది. అనగా MPP మరియు దాని ద్రవ్యవిలువ MRPపై ఆధారపడి ఉంటుంది. ఉత్పత్తిలో ఒక కారకాన్ని ఎక్కువగా ఉపయోగించినప్పుడు, దాని MPP మొదట్లో పెరుగుతుంది, కానీ తరువాత తగ్గుతుంది. MRP మరియు VMP వంటి ద్రవ్య విలువ భావనలలోకూడా ఇదే విధమైన ధోరణి ఉంటుంది. అవి మొదట్లో పెరుగుతాయి మరియు తరువాత తగ్గుతాయి. కనుక MRP మరియు VMPల ఆకారం విలోమ 'U' ఆకారం రూపంలో ఉంటుంది. సంపూర్ణ స్వేచ్ఛా పోటీ మార్కెట్‌లో ఉత్పత్తి కారకం యొక్క ధర (P) దాని ఉపాంత రాబడికి (MR) సమానము. అందువల్ల VMP = MRPగా ఉండి, VMP మరియు MRP యొక్క రేఖలు ఒకే రకంగా ఉంటాయి. అదేవిధంగా APP మరియు దాని ద్రవ్య విలువ ARPలు మొదట్లో పెరుగుతాయి తరువాత తగ్గుతాయి. అందువల్ల వాటి రేఖలు కూడా విలోమ 'U' ఆకారంలో ఉంటాయి. దీనికి కారణం చరానుపాతాల సూత్రం.

ARP మరియు MRPల మధ్య సంబంధం పట్టిక 5.1.1. మరియు సంబంధిత పటం 5.1.1లో చూపబడింది. ఇక్కడ ఉత్పత్తి కారకాలసంఖ్య X-అక్షం మీద చూపబడింది, వాటి ARP మరియు MRPలు Y-అక్షం మీద చూపబడ్డాయి. ఉత్పత్తి కారకం-శ్రమ యొక్క ARP మరియు MRP 4వ యూనిట్‌ను ఉపయోగించినప్పుడు మాత్రమే సమానంగా ఉంటాయి. ఇక్కడ ప్రారంభంలో A పాయింట్ కన్నా ముందు, MRP అనేది ARP కంటే ఎక్కువగా ఉంటుంది, తర్వాత MRP చాలా వేగంగా క్షీణించడం ప్రారంభమయి, ARPని గరిష్ట స్థాయి వద్ద ఖండించి తరువాత కిందకు వెళుతుంది. MRP వక్రరేఖలో ఎడమ నుండి కుడికి క్రిందికి వాలిన భాగాన్ని సంపూర్ణ పోటీ మార్కెట్ లో ఉత్పత్తి కారకం యొక్క డిమాండ్ రేఖ అంటారు.

v. ఉత్పత్తి కారకం వ్యయం మరియు సప్లై

ఇప్పుడు మనం పట్టిక 5.1.2 మరియు పటం 5.1.2లో చూపిన విధంగా శ్రమ కారకం యొక్క సప్లై మరియు వ్యయం గురించి చర్చిద్దాము. స్వల్పకాలంలో, సంపూర్ణ స్వేచ్ఛా కారక మార్కెట్‌లో, ఉత్పత్తి కారకం ధర స్థిరంగా ఉంటుంది. దీని కారణం, సగటు ఉత్పత్తి కారకం ధర (AFC) మార్కట్ అంతటా ఒకే విధంగా ఉంటుంది. ఉపాంత స్థిర వ్యయం (MFC) కూడా అదే విధంగా స్థిరంగా ఉంటుంది. ఫలితంగా AFC = MFC = P. పటం 5.1.2లో చూపిన విధంగా AFC మరియు MFC ఆకారాలు X అక్షానికి సమాంతరంగా ఉంటాయి. సంపూర్ణ స్వేచ్ఛా పోటీ కారక

the MRP *curve is called the demand curve of the factor under perfect competition market for factor.*

Table 5.1.1: Different Products of Labour Factor (APP, MPP ARP, MRP, VMP) -in Rice Production (Quintals).

Production in Quintals **Revenue Productivities in Rupees**

No. of units of Factor Labour (N)	Total Rice Production (TP)	Average Physical Product APP = $\frac{TP}{N}$	Marginal Physical Product MPP = $(TP_t - TP_{t-1})$	Price of Good Rice (Kg) (P)	Total Revenue TR = TP × P	Average Revenue Product ARP = $\frac{TR}{N}$	Marginal Revenue Product MRP = $TR_t - TR_{t-1}$	Value of Marginal Product VMP = MPP x P
1	8	8	8	50	400	400	400	400
2	20	10	12	50	1000	500	600	600
3	36	12	16	50	1800	600	800	800
4	48	12	12	50	2400	600	600	600
5	55	11	7	50	2750	550	350	350
6	60	10	5	50	3000	500	250	250



Figure 5.1.1 : Average Revenue Productivity, Marginal Revenue Productivity and Value of Marginal Productivity of factor Labour in Rice Production

మార్కెట్‌లో ఒకే ధర వద్ద ఉత్పత్తి కారకం సప్లై అనంతమైనది. ఇది X అక్షానికి సమాంతరంగా ఉంటుంది. అందువల్ల సంపూర్ణ పోటీ కారక మార్కెట్‌లో AFC = MFC.

vi. సంపూర్ణపోటీ మార్కెట్‌లో ఉత్పత్తి కారక ధర నిర్ధారణ

పై సెక్షన్లలో, మనం, శ్రమను ఉపయోగించి వరి ధాన్యం ఉత్పత్తిలో డిమాండ్ లేక రాబడి (MRP) మరియు సప్లై లేక వ్యయం (MFC) లను వివరించాము. ఇప్పుడు మనం సంపూర్ణపోటీమార్కెట్‌లో ఉత్పత్తి కారకం ధర నిర్ణయాన్ని విశ్లేషిద్దాం.

సమతుల్యత, అనగా డిమాండ్ మరియు సప్లై శక్తులు ఒక దానికొకటి కలవడం. ఇక్కడ ఉత్పత్తి కారకం -శ్రమ ధర మరియు పరిమాణంలు నిర్ణయించబడతాయి. ఉత్పత్తి కారక మార్కెట్ కింద సమతౌల్యానికి నిర్దిష్ట షరతులు కింది విధంగా ఉన్నాయి.

i) MRP (డిమాండ్) = MFC (సరఫరా)

ii) MRP రేఖ MFC రేఖనిపై నుండి ఖండించాలి, అక్కడ MRP తగ్గుతూ ఉండాలి.

మనం పటం 5.1.3లో గమనించినట్లయితే, MRP అనేది MFCకి రెండు పాయింట్లు A మరియు Eల వద్ద సమానంగా ఉంటుంది, ఇక్కడ మొదటి సమతౌల్య షరతు ఉంటుంది. కానీ రెండవ సమతౌల్య షరతు, అంటే MRP ఎగువ నుండి MFCని ఖండించటం, E పాయింట్ వద్ద మాత్రమే జరుగుతుంది. అందుచేత పాయింట్ E అనేది శ్రమ కారకం యొక్క సమతౌల్య బిందువు. ఇక్కడ శ్రమ కారక వేతన ధర రూ. 600 మరియు పరిమాణం 4 యూనిట్లు. పటం 5.1.3లోని సమతౌల్య పాయింట్ E వద్ద, క్లార్క్ మరియు మార్షల్ యొక్క MPTD సూత్రాలు రెండూ నిరూపించబడ్డాయి. క్లార్క్ సూత్రమైన ఉత్పత్తి కారకం ధర దాని ఉపాంత ఉత్పాదకతతో సమానంగా నిర్ణయించబడటం, మరియు మార్షల్ సూత్రం ఉత్పత్తి కారకం ధర అనేది దాని డిమాండ్, సప్లైకు సమానంగా ఉన్నచోట కారకం ఉపాంత ఉత్పాదకతతో సమానంగా ఉంటుంది.

vii. MPTD విమర్శ :

MPTD ప్రధానంగా దాని అవాస్తవ ప్రమేయాల కారణంగా విమర్శలను ఎదుర్కొంటుంది.

a. **అవాస్తవ ప్రమేయాలు:** MPTDలో అనేక అవాస్తవ ప్రమేయాలు ఉన్నాయి. MPTDలో ఊహించినట్లుగా వస్తువు మరియు కారకం మార్కెట్‌లలో సంపూర్ణ పోటీ మార్కెట్ పరిస్థితులు ఉండవు మరియు ఎక్కువగా అసంపూర్ణ మార్కెట్ పరిస్థితి ఉంటుంది. ఉత్పత్తి కారకాలు సజాతీయమైనవి కావు, అందువల్ల

v. The Cost and Supply of Factors

Now we discuss the supply and cost side of factor (labour) as shown in Table 5.1.2 and Figure 5.1.2. The price of a factor is constant in the short-run under the perfect competition market conditions. Because of this, the average factor cost (AFC) remains same throughout the market and the same is the condition with marginal factor cost (MFC). Resultantly AFC is equal to MFC and price (AFC = MFC = P). The shape of AFC and MFC is parallel to the X axis as shown in Figure 5.1.2. The supply of factors under a perfect competition market is infinite at the given price and it is parallel to the X axis. Hence, *the MFC which is equal to the AFC line, is the supply line of factors under a perfect competition market.*

Table 5.1.2 : The Details of Costs of Factor (Labour) in Rice Production

No of units of Factor Labour (N)	Price of Factor (P) (Rs)	Total Factor Cost TFC = N x P	Average Factor Cost AFC = $\frac{TFC}{N}$	Marginal Factor Cost MFC = $TFC_t = TFC_{t-1}$
1	600	600	600	600
2	600	1200	600	600
3	600	1800	600	600
4	600	2400	600	600
5	600	3000	600	600
6	600	3600	600	600



Figure 5.1.2 : Average Factor Cost (AFC) and Marginal Factor Cost (MFC) of Factor Labour in Rice Production and Supply Line.

అవి ఖచ్చితమైన ప్రత్యామ్నాయాలు కావు. అన్ని కారకాలు ఖచ్చితంగా ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి సులభంగా రవాణా చెందలేవు. అవి సంపూర్ణంగా విభజించబడవు, దీనివల్ల ఉపాంత ఉత్పాదకతను లెక్కించడంలో సమస్య వస్తుంది. యంత్రం వంటి నిర్దిష్ట మూలధన కారకాన్ని మనం విభజించలేము. ఉత్పత్తి కారకాలను ఎల్లప్పుడూ పూర్తి స్థాయిలో ఉపయోగించలేము. కొన్ని నిరుపయోగంగా మిగిలిపోవచ్చు. మనం దీనిని నిరుద్యోగం రూపంలో చూడవచ్చు. వీటన్నింటి వల్ల సిద్ధాంత ఊహించిన విధంగా ఉత్పత్తి కారకాల ధరలు వాటి ఉపాంత ఉత్పాదకతకి సమానంగా ఉండకపోవచ్చు.

b. **ఉపాంత ఉత్పత్తిని కొలవటం సాధ్యం కాదు:** ఒక ఉత్పత్తి కారకం యొక్క ఉపాంత ఉత్పాదకతను అది తయారు చేసే వస్తువును అమ్మటంకు ముందు తెలుసుకోలేము. అలాగే వస్తువు ఉత్పత్తి అనేది అనేక కారకాల మిశ్రమ ప్రయత్నం, అందువల్ల ఒక ఉత్పత్తి కారకం యొక్క విలువ అది ఒక వస్తువును తయారు చేయడంలో చేసే ఉపాంత ఉత్పాదకతను బట్టి కొలవడం సాధ్య కాదు.

c. **స్టాటిక్ సిద్ధాంతం:** MPTD సాంకేతిక పురోగతి పాత్రను విస్మరిస్తుంది. సాంకేతికత అనేది ఉత్పత్తి ఫలంను పై స్థాయికి మార్చుతుంది. కానీ సిద్ధాంతం, సాంకేతికత స్థిరంగా ఉంటుందని భావించటం నిజ ప్రపంచంలో వాస్తవం కాదు.

d. **ఒక వైపు విశ్లేషణ:** MPTD ఉత్పత్తి కారకాల డిమాండ్ వైపు కారణాలపై మాత్రమే దృష్టి పెడుతుంది కానీ వాటి సప్లై వైపు కారణాలను విస్మరిస్తుంది. శామ్యూల్సన్ అభిప్రాయం ప్రకారం MPTD వేతనాలు, వడ్డీ మరియు లాభాల నిర్ధారణను వివరించలేవు, ఎందుకంటే వారి కారకాల సప్లై స్థిరంగా ఉండవు.

e. **విశ్లేషణలో పరిమితం:** MPTD ఉత్పత్తి కారకాల ధరలను నిర్ణయించడంలో అత్యంత ముఖ్యమైన ఏకైక కారణంగా ఉపాంత ఉత్పాదకతను మాత్రమే పరిగణిస్తుంది. కానీ ఇది విశ్లేషణలో సంస్థాగత, రాజకీయ, సామాజిక శాస్త్రం మొదలైన అన్ని ఇతర ముఖ్యమైన కారణాలను విస్మరించింది.

f. **తప్పుదోవ పట్టించే సిద్ధాంతం:** MPTD అనేది ఎగ్జాస్ట్ సిద్ధాంతం అని విక్స్‌టీడ్ అభిప్రాయపడ్డాడు. ఎందుకంటే ఉత్పత్తి కారకాలకు చెల్లించే ధరలు ఉపాంత ఉత్పాదకతలకు సమానం కనుక, వస్తువుల ఉత్పత్తిదారులకు ఎలాంటి లాభం ఉండదు కానీ వాస్తవంగా, వస్తువుల ఉత్పత్తిదారులు లాభాలను పొందుతారు. కనుక ఈ సిద్ధాంతం వాస్తవికతకు దూరంగా ఉంది.

vi. Price Determination of Factor under Perfect Competition Market

In the above sections, we have explained the conditions of demand and supply as revenue (MRP) and costs (MFC) for factors of production – labour in rice production. Now we are in a position to explain the determination of factor price under perfect competition market conditions with the help of marginal conditions of the factor.

The data related to supply or MFC and demand or MRP of factor labour at different units is given in Table 5.1.3 and the equilibrium where factor price is determined under perfect competition market is shown in Figure 5.1.3. Here, the number of units of factor labour is given on the X-axis and the demand or MRP = VMP curve and supply or MFC=AFC curve are given on the Y-axis.

The equilibrium i.e. price and quantity determination of factor labour takes place where demand and supply forces intersect each other. The specific conditions for the equilibrium under factor market are

i) MRP (Demand) = MFC (Supply).

ii) MRP should cut MFC from the above where MRP is decreasing.

If we observe in Figure 5.1.3, MRP is equal to MFC at two points A and E where the first equilibrium condition is satisfied. But the second equilibrium condition i.e. MRP cuts MFC from above, takes place only at point E. Hence point E is the equilibrium point for factor labour where the factor price of labour that is wage is Rs. 600 and the quantity is 4 units. At this equilibrium point E in Figure 5.1.3, both the MPTD statements by Clark and Marshall are proved. Clark's statement where the factor price is determined equal to its marginal productivity and Marshall's statement of the factor price is determined where its demand is equal to supply and the factor price is equal to its marginal productivity.

viii. ముగింపు

MPTD అనేది, సంపూర్ణపోటీ మార్కెట్ కింద ఉత్పత్తి కారకాల ధరలను నిర్ణయించడంలో అతి ముఖ్యమైన ఏకైక కారణంగా ఉపాంత ఉత్పాదకతను వివరించినందుకు అధిక ప్రాముఖ్యత ఉన్న సిద్ధాంతం. కానీ అది పైన వివరించిన కొన్ని లోపాల కారణంగా, ఇది వాస్తవ ప్రపంచంలో దాని యొక్క ఉపయోగం, అమలు తక్కువగా ఉంది. కానీ MPTD అనేది, వివిధ మార్కెట్లలో ఉత్పత్తి కారకాల ధరల నిర్ణయాల తులనాత్మక విశ్లేషణలో ఆదర్శ సిద్ధాంతంగా ఉపయోగించబడుతుంది.

5.1.4 ఆధునిక పంపిణీ సిద్ధాంతం

ఉత్పత్తి కారకాల ధరల నిర్ణయించడంలో ఆధునిక పంపిణీ సిద్ధాంతం (MTD) అనేది అంతకుముందున్న ఉపాంత ఉత్పాదకత పంపిణీ సిద్ధాంతం (MPTD) కంటే మెరుగైనది అని చెప్పవచ్చు. MPTD ఉత్పత్తి కారకాల డిమాండ్ ని మాత్రమే విశ్లేషిస్తుంది, అయితే MTD ఉత్పత్తి కారకాల డిమాండ్ మరియు సప్లై రెండింటిని విశ్లేషిస్తుంది. MTD సిద్ధాంతం ఉత్పత్తి కారకాల ధరలను నిర్ణయించడంలో ఉపాంత ఉత్పాదకతే గాకుండా ఇతర ముఖ్యమైన కారణాలను కూడా పరిగణనలోకి తీసుకుంటుంది. కాబట్టి, ఈ సిద్ధాంతం వాస్తవికతకు దగ్గరగా ఉంటుంది. నవ్య సాంప్రదాయ ఆర్థికవేత్తలు ఈ సిద్ధాంతాన్ని అనుసరించారు.

MTD అనేది మార్షల్-హిక్స్ యొక్క ఉపాంత ఉత్పాదకత సిద్ధాంతంను పోలి ఉంటుంది. దీని ప్రకారం ఒక ఉత్పత్తి కారకం యొక్క ధర ఆ కారకం యొక్క డిమాండ్ మరియు సప్లైల సమతౌల్యం వద్ద నిర్ణయించబడి మరియు కారకం యొక్క సమతౌల్య ధర దాని ఉపాంత ఉత్పాదకతతో సమానంగా ఉంటుంది. MTD ఉత్పత్తి కారకాల డిమాండ్ మరియు సప్లై కారణాలను మరింత లోతుగా విశ్లేషిస్తుంది. ఇప్పుడు మనం ఉత్పత్తి కారకాల డిమాండ్ మరియు సప్లైలను వివరిద్దాము. ఇక్కడ మనం శ్రమ కారకం యొక్క డిమాండ్, సప్లైల వద్ద దాని వేతనం ఎలా నిర్ణయింప-బడుతుంతో ఉదాహరణగా తీసుకుని వివరిద్దాము.

1. ఉత్పత్తి కారకాల డిమాండ్

ఉత్పత్తి కారకాల డిమాండ్, వస్తుసేవల డిమాండ్ కంటే భిన్నంగా ఉంటుంది. వస్తుసేవల డిమాండ్ ప్రత్యక్షమైనది, కానీ ఉత్పత్తి కారకాల డిమాండ్ పరోక్షంగా ఉత్పన్నమైనది. వస్తువుల ఉత్పత్తిలో కారకాలు ఉపయోగించబడుతున్నందున, కారకాల డిమాండ్ అనేది వస్తువుల డిమాండ్ నుండి ఉత్పన్నమవుతుంది. అందువల్ల కారకాల డిమాండ్‌ను ఉత్పన్న డిమాండ్ అంటారు. ఈ రెండింటి

Table 5.1.3: Details of Demand and Supply of Factor Labour in Rice Production under Perfect Competition Market

Labour No of Factor	Demand MRP = VMP	Supply AFC = MFC
1	400	600
2	600	600
3	800	600
4	600	600
5	350	600
6	250	600



Figure 5.1.3: Equilibrium of Factor Market under Perfect Competition

vii. Criticism of MPTD

Despite its meticulous explanations about the determination of factor prices which are equal to their marginal productivities under perfect competition factor market, MPTD faces criticism mainly because of its unrealistic assumptions as follows.

a. Unrealistic assumptions: There are many unrealistic assumptions in MPTD. There will not be perfect competition market conditions in product and factor markets as assumed in MPTD and there will be mostly imperfect market conditions.

మధ్య ప్రత్యక్ష సంబంధం ఉంది. అందువల్ల వస్తువుల డిమాండ్ పెరగడం వల్ల వాటి ఉత్పత్తిలో ఉపయోగించే ఉత్పత్తి కారకాల డిమాండ్ కూడా పెరుగుతుంది.

ఉత్పత్తి కారకం ధరకు, డిమాండ్ కు మధ్య విలోమాను సంబంధం ఉంటుంది. దీనికి కారణం ఉత్పత్తిలో కారకంకు వచ్చే క్షీణ ప్రతిఫలాలే. కనుక ఉత్పత్తి కారకం యొక్క డిమాండ్ రేఖ ఎడమ నుండి కుడికి కిందికి వాలి రుణాత్మక వాలు కలిగియుంటుంది. ఇది పట్టిక 5.1.4 మరియు పటం 5.1.4 లలో చూపబడింది.

2. ఉత్పత్తి కారకాల సరఫరా

ఉత్పత్తి కారకాల సప్లై వస్తువుల వాటి నుండి భిన్నంగా ఉంటుంది. సాధారణంగా, వస్తువుల ధరలు పెరిగినప్పుడు, వాటి సప్లై పెరుగుతుంది. కానీ ఉత్పత్తి కారకాల సప్లై సంక్లిష్టంగా ఉంటుంది. ఉత్పత్తి కారకాల సప్లైను వాటి ధరలు మాత్రమే కాకుండా, ఇతర ముఖ్యమైన అంశాలు ఎక్కువగా ప్రభావితం చేస్తాయి. వేతనాలు ఒక స్థాయికి మించి పెరిగినప్పుడు, శ్రామికుల సప్లై పెరగకుండా తగ్గుతుంది. దీనికి కారణం వేతనాలు ఎక్కువగా ఉన్నప్పుడు శ్రామికులు పనిని కాకుండా విశ్రాంతిని ఎక్కువగా కోరుకుంటారు. దీనిని 'వెనుకకు వాలే సప్లై వక్రరేఖ' అంటారు. అదేవిధంగా, ఒక దేశంలో ఉన్న భూమి దాని బాటకంను విపరీతంగా పెంచినప్పటికీ, అదే స్థాయిలో భూమి సప్లై అపరిమితంగా పెరగదు, కారణం భూమి సప్లై పరిమితంగా, స్థిరంగా ఉంటుంది. మూలధనం వడ్డీ రేటుకు పూర్తిగా స్పందించదు, కారణం ఇతర ఆశించిన లాభాలు, పన్ను రేటు మొదలైన అంశాలు దానిని ప్రభావితం చేస్తాయి. అలాగే వ్యవస్థాపకుల సప్లై అనేక లాభాపేక్షలేని అంశాలపై ఆధారపడి ఉంటుంది. కానీ మన విశ్లేషణ సౌలభ్యం కోసం, ఒక ఒక ఉత్పత్తి కారకం యొక్క మార్కెట్ సప్లై రేఖ దాని ధరతో ధనాత్మక సంబంధం కలిగియుండి పైకి వాలి కలిగి ఉంటుంది అని ఊహిస్తాము. ఇది పట్టిక 5.1.4 మరియు పటం 5.1.4 లలో చూపబడింది.

3. ఉత్పత్తి కారకం సమతౌల్య ధర నిర్ణయం

MTD ప్రకారం సంపూర్ణ స్వేచ్ఛా పోటీ కారక మార్కెట్లో, ఒక ఉత్పత్తి కారకం ధర దాని డిమాండ్ మరియు సప్లైలు ఒకదానికొకటి సమానంగా ఉన్న చోట నిర్ణయించబడుతుంది. ఇది పట్టిక 5.1.4 మరియు పటం 5.1.4లలో శ్రమ కారక ఉదాహరణతో వివరించబడింది.

The factors are not homogenous, hence it is not always possible to ensure perfect substitution between different factors. The factors are not perfectly mobile. The factors are not perfectly divisible, as we cannot divide some factors beyond a point which will lead to problems in calculation of marginal productivity of indivisible factors. We cannot divide certain capital factors like a machine. There will not be full employment of factors, some factors may be left unutilised. We can see this in the form of unemployment. This will lead to deviation of factor prices from marginal productivities and there cannot be the same price for all factors everywhere.

b. ***Not possible to measure marginal product:*** It is not possible to measure a factor price before the sale of the final product that it produces. Also a product is the combined effort of many factors, hence it is not possible to measure the marginal productivity of individual factors based on its contribution in production of a product.

c. ***Static theory:*** MPTD ignores the role of technological progress. We know that technology shifts the production function to the higher levels. But this theory assumes technology as given which is not true in the real world.

d. ***One side analysis:*** MPTD focuses only on the demand side of factors but not on the supply side of factors. Samuelson opined that MPTD cannot explain determination of wages, interest and profits as the supply of their factors -labour, capital, entrepreneurship - are not fixed.

e. ***Limited in analysis:*** The MPTD considers only marginal productivity as the single most influencing reason in determination of factor prices. But it has ignored all other important influencing reasons like institutional, political, sociological in the analysis.

f. ***Misleading theory:*** Wicksteed viewed that MPTD is exhaustion theorem as total production is equal to marginal productivities of all the factors which result in no profits for the producers. But this view is far from reality as the producer generally gets reasonable profits.

viii. Conclusion

MPTD can be credited for explaining marginal productivity as the single most important reason in determination of factor

శ్రమ కారకం యొక్క డిమాండ్ మరియు సప్లైలూ రెండూ E బిందువు వద్ద ఒకదానితో ఒకటి ఖండించుకుని సమతౌల్యత ఏర్పడి శ్రమ యొక్క ధర-వేతనం మరియు పరిమాణంలు నిర్ణయించబడుతాయి. సమతౌల్య బిందువు E వద్ద వేతన రేటు (W) రూ.400 మరియు పనిచేసే శ్రామికుల సంఖ్య (Q) 40. ఈ సమతౌల్య బిందువు నుండి ఏదైనా మార్పు వస్తే అది తిరిగి ఆ బిందువు Eకి పునరుద్ధరించబడుతుంది.

4. ముగింపు

ఉత్పత్తి కారకాల ధరల నిర్ణయంలో ఆధునిక పంపిణీ సిద్ధాంతం చాలా మెరుగైనది, కారణం ఇది విశ్లేషణలో డిమాండ్ మరియు సప్లైల వైపు సమస్యలు రెండింటినీ పరిగణనలోకి తీసుకుంటుంది. కానీ ఈ సిద్ధాంతం మళ్లీ కొంత విమర్శలను కలిగి ఉంది, కారణం డిమాండ్ వైపు విశ్లేషణలో ఇది మరలా ఉపాంత ఉత్పాదకతపై ఆధారపడి ఉంటుంది. ఏమైనప్పటికీ, సంపూర్ణ స్వేచ్ఛా పోటీ కారక మార్కెట్లో ఉత్పత్తి కారకాల ధరలను నిర్ణయించడంలో ఈ సిద్ధాంతం ఇప్పటికీ ప్రాముఖ్యతను కలిగియున్నది.

5.1.5 ముగింపు

